# మనసులోమాట

KANCHARLA | నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక

## కోస్తాంధ్ర

రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ | అమలాపురం | తణుకు | ఏలూరు | భీమవరం

బుధవారం 3 జూన్ 2026 | పేజీలు 16


## పిల్లల బంగారు భవితకు పునాది ప్రభుత్వ పాఠశాలలే



7



## 9న పెట్రోలు, గ్యాస్ ధరల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో

2

- గోదావరి పుష్కరాల పై రోడ్డు మ్యాప్ విడదల చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు
- నేటి నుండి 7 వరకూ విస్తృత ప్రచారం, సదస్సులు



## పుష్కరాల ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, జేసీ

ఖాళీ స్థలాల గుర్తింపు, ట్రాఫిక్ ప్రణాళికలపై కలెక్టర్ ఆదేశాలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి సచివాలయం నుంచి గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణపై మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఇతర అధికారులు బొమ్మూరు కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. జిల్లాలో చేపడుతున్న పుష్కరాల సన్నద్ధత పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి ..మిగతా 2లో

## 2027 గోదావరి పుష్కరాల కోసం కాకినాడ జిల్లాలో ముమ్మర ప్రణాళికలు



- గోదావరి పుష్కరాలు 2027 పనుల ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష...
- జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ అధికారులు హాజరు

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

రాబోయే గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం అమరావతి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ కలెక్టరేట్ ..మిగతా 2లో



6

## సురక్షిత ప్రసవాలే లక్ష్యం..

- వైద్యాధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం
- ఆరోగ్యకరమైన తల్లి,శిశువు సుభవిష్యత్తుకు వైద్యాధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలి

# పుష్కరాల ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి సీఎం ఆదేశించారు. పుష్కరాల కోసం చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా గోదావరి పరీవాహక ప్రాంతానికి శాశ్వత ఆస్తులుగా నిలవాలని సూచించారు. రాజమహేంద్రవరం నగరాన్ని మెగా సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు రూపొందించాలని, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్తు, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ క్షేత్ర స్థాయి పర్యటనలో చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాజమహేంద్రవరం నగర పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలను వెంటనే గుర్తించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పుష్కరాల సమయంలో వాహనాల పార్కింగ్, తాత్కాలిక వసతి కేంద్రాలు, ఇతర సౌకర్యాల ఏర్పాటుకు ఈ స్థలాలను వినియోగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ప్రతిపాదిత 16 పుష్కర్ నగర్‌లకు సంబంధించిన లే అవుట్ ప్రణాళికలను తక్షణం సిద్ధం చేయాలని తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపు మార్గాలపై పోలీసు, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, నేషనల్ హైవే శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి రహదారుల



సామర్థ్యాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల రహదారుల బలోపేతానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. జాతీయ రహదారి 16పై వాహనాల రద్దీకి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి, పుష్కరాల సమయంలో అమలు చేయనున్న ట్రాఫిక్ డైవర్షన్ ప్రణాళికలను శాస్త్రీయంగా రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. పుష్కర్ నగర్‌ల నుంచి ఘాట్ల వరకు షటిల్ బస్సుల నిర్వహణ, ప్రవేశనిష్క్రమణ మార్గాల రూపకల్పన, భక్తుల రాకపోకలకు అనువైన రవాణా సౌకర్యాల కల్పనపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

పుష్కరాల నిర్వహణలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించి భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పుష్కర్ నగర్‌లు, తాత్కాలిక వసతి కేంద్రాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ఏర్పాట్లను శాఖల వారీగా సమన్వయం చేస్తున్నామని తెలిపారు. పుష్కరాల నిర్వహణలో ప్రతి శాఖ నిర్దేశిత గడువుల్లో పనులు పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు జిల్లాకు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవల సమన్వయంపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. పుష్కర ఘాట్లు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన రహదారులు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్ల వద్ద భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఇన్‌చార్జి డీఆర్వో ఎస్ భాస్కర్ రెడ్డి, జిల్లా అధికారులు కే లక్ష్మీ నారాయణ, ఆర్ సురేష్, వీవీ గిరి, వీ శాంతామణి, పీ వీణాదేవి, ఎస్‌బీవీ రెడ్డి, మార్టిన్ లూథర్ కింగ్, ఎన్ నిర్మలా కుమారి, టౌన్ ప్లానింగ్ అధికారి మూర్తి, ఎండీ మదర్సా అలీ, వీ వినూత్న, అఖండ గోదావరి అభివృద్ధి ప్రాజెక్టు ప్రతినిధి ఎన్‌వీఎస్ మూర్తి, ఆర్ఎంసీ, వివిధ సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 2027 గోదావరి పుష్కరాల కోసం కాకినాడ జిల్లాలో ముమ్మర ప్రణాళికలు

(మొదటిపేజీ తరువాయి)

వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ఇప్పటివరకు ఉన్న ఘాట్లకు మరమత్తులు చేయడం, అవసరమైన చోట ఉన్న ఘాట్లను అదనంగా పొడిగించడం కొత్త ఘాట్ల ఏర్పాటు మౌలిక సదుపాయాలు కల్పనపై ముఖ్యమంత్రి సమీక్షించారు. జిల్లా అధికారులతో కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమీక్ష లో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కాకినాడ జిల్లా పరిధిలోని పుష్కర ఏర్పాట్లపై స్థానిక అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు.ముఖ్యంగా జిల్లాలోని తాళ్ళరేవు, కాజులూరు మండలాల పరిధిలో ఉన్న గోవలంక గోపులంక పిల్లంక పెదలంక ఘాట్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ప్రతిపాదనల పై ఆయన విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లాలోని అధికారులు ముందస్తు ప్రణాళికలతో పని చేయాలన్నారు. జిల్లా పరిధిలోని తాళ్ళరేవు కాజులూరు మండలాల్లో గల పుష్కర ఘాట్లలో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు ఘాట్ల విస్తరణ పారిశుద్ధ్యం తాగునీరు రవాణా సౌకర్యాల కల్పనకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆయా ఘాట్లకు వెళ్లే అప్రోచ్ రోడ్లు పనులు వాహనాల పార్కింగ్ స్థలం గుర్తింపు అందులోని సదుపాయాల పైన ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

## 9న పెట్రోలు, గ్యాస్ ధరల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

పెట్రోలు, డీజిల్ ధరలు పెంచుతూ కేంద్రం ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు మోపుతోందని, దీనికి వ్యతిరేకంగా ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాటిపాక తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక సీపీఐ కార్యాలయంలో వామపక్ష నేతలతో కలసి మధు మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులపై కేంద్ర విచారణా సంస్థలను ప్రయోగించి అప్రజాస్వామిక విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో నిరంకుశ చర్యలు, పౌర హక్కులు, ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ ధరలను ఇప్పటికి నాలుగు సార్లు పెంచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించినట్లు తెలిపారు. మరలా ధరలను పెంచుతున్నట్లు వచ్చిన వార్తల రావడం గమనార్హం అన్నారు. దీనికి వ్యతిరేకంగా జూన్ 1 నుండి ఏడవ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం.. కరపత్రాల పంపిణీ, సమావేశాలు, సదస్సుల రూపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కేజీ బేసిన్ గ్యాస్ సాధన కోసం పాశర్లపూడి ప్రాంతంలో వామ పక్షాలు జూన్ మొదటి వారంలో పర్యటిస్తాయని వివరించారు. కేంద్రం పెట్రోలు ధరలను రోజు వారీ లెక్కన పెంచుతోందని, దీని వల్ల రోజు వారీ ఉపాధిపై ప్రభావం పడుతోందన్నారు. రోజు వారీ కూలీలు, చిన్న ఉద్యోగులు, తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలపై ప్రభుత్వం రోడ్డు మ్యాప్ విడుదల చేయాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి టీ అరుణ్ మాట్లాడుతూ పెట్రోలు ధరల్లో



రూ.54 లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులే ఉన్నాయని, ధరలు పెరిగిన సమయంలో పన్నులు తగ్గించుకుని ప్రజలపై భారాలు పడకుండా చూడాల్సిన ప్రభుత్వం ఆపని చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదని అన్నారు. పెరిగిన ధరలను ప్రజలపైనే రుద్దుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలపై పడుతున్న భారాలను తగ్గించేందుకు పెట్రోలు, డీజిల్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు తగ్గించాలని కోరారు. కేజీ బేసిన్ నుండి ఉత్పత్తి అయ్యే చమురు, గ్యాస్‌లో 50 శాతం రాష్ట్రానికి కేటాయించాలని కోరారు. రష్యా, ఇరాన్ నుండి అయిల్ కొనుగోలు కొనసాగించాలని, కమర్షియల్ గ్యాస్‌ను పాత ధరలకే ఇవ్వాలని డిమాండు చేశారు. ముఖ్యంగా కేజీ బేసిన్ గ్యాస్‌పై 50 శాతం ప్రభుత్వానికి హక్కు కల్పించాలని కోరారు. కొత్తగా కాజ దగ్గర బయటపడ్డ గ్యాస్, అయిల్‌ను వేదాంతకు ఇచ్చారని, దీన్ని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ప్రజలపై భారం వేసేలా అమెరికా నుండి అయిల్ కొనుగోలు చేయడం వెనుక అదానీ కుంభకోణం కేసుల మాఫీ వ్యవహారం ఉందని అన్నారు.

**విజయన్‌పై దాడి కుట్రే..**

కేరళ మాజీ సీఎం పినరయి విజయన్‌పై దాడి వెనుక కేంద్రం కుట్ర ఉందని అరుణ్ ఆరోపించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థలను జేబు సంస్థలుగా మార్చి ప్రతిపక్ష నేతలపై దాడులకు ఉసిగొల్పుతున్నారని, ప్రజలు దీన్ని చూస్తూ ఊరుకోరని తెలిపారు. కేంద్రం యువత విషయంలో వ్యవహరిస్తున్న విధానాలపై ఆగ్రహంతో వ్యంగ్యాస్త్రంగా ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోందని తెలిపారు. ప్రజల్లో అసంతృప్తి ఏ అజెండాగా ముందుకు వచ్చిందని తెలిపారు. దీన్ని సహించలేని కేంద్రం ఒక వైపు కాక్రోచ్ జనతా పార్టీ ఎక్స్ ఖాతాలను బ్లాక్ చేయించి మరో వైపు దీన్నుండి దృష్టి మళ్లించడానికే విజయన్ ఇంటిపై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను చూసి ప్రభుత్వం ఎంత భయపడుతుందో దీన్ని బట్టే అర్థం అవుతుందన్నారు. సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కిరణ్ కుమార్ కే జోజి మాట్లాడుతూ అవినీతిపరులు బీజేపీలో చేరితే పునీతుని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షంలో ఉండగా అవినీతిపరులని ముద్రలు వేసిన బీజేపీ.. వారు పార్టీలో చేరగానే పునీతులు అన్నట్లు ముఖ్యమంత్రి పదవులు కట్టబెడుతోందని ఆయన ఆరోపించారు. ప్రస్తుత బెంగాల్, అస్సాం సిఎంలు ఇద్దరూ గతంలో అవినీతి కేసుల్లో ఉన్నారని, బీజేపీలో చేరగానే నిజాయితీ పరులంటూ సర్టిఫికెట్లు ఇచ్చేస్తున్నారని వివరించారు. మరో వైపు ప్రతిపక్ష పార్టీల నాయకులపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని వివరించారు.

## క్యూఆర్ కోడ్ ఆధారిత ఈపాస్ విధానంపై డీలర్లకు అవగాహన శిక్షణ

**కిర్లంపూడి (మనసులో మాట) జూన్ 2:**

డీలర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు క్యూఆర్ కోడ్ ఆధారిత వ్యవస్థ నూతన ఈపాస్ విధానంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీఏ ఎన్ దైవకుమార్ సూచించారు.మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో డీలర్లకు,గ్రామ సహాయకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీఏ దైవకుమార్ మాట్లాడుతూ రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఎరువులను ముందుగానే బుక్ చేసుకునే విధానం అమల్లోకి వస్తోందని తెలిపారు.క్యూఆర్ కోడ్ ఆధారంగా బుక్ చేసుకున్న ఎరువులను రైతులు మండలంలోని డీలర్ల వద్ద లేదా రైతు సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని వివరించారు.ఈ విధానం వల్ల రైతులు ఎరువుల కోసం క్యూలలో నిలబడాల్సిన అవసరం ఉండదని,షాపుల వద్ద వేచి ఉండే ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన అన్నారు.అంతేకాకుండా ఎరువుల పంపిణీలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఈ యాప్ ద్వారా ఎరువుల అందుబాటు ఎంత ఉందో స్పష్టమైన సమాచారం కూడా తెలుసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎరువులు,విత్తనాలు,పురుగుమందుల డీలర్లు,గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మనసులో మాట

# పెద్దాపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ భారీ ఆందోళన

**పెద్దాపురం మనసులో మాటజూన్ 2;**

కాకినాడ జిల్లా పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం ఇన్చార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో పార్టీ నేతలు కార్యకర్తలు, 11 గ్రామాల ప్రజలు భారీ ఆందోళన నిర్వహించారు. పెద్దాపురం డివిజన్ పరిధికి చెందిన రామేశ్వరం మెట్టపై 11 గ్రామాల పేద ప్రజలకు గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలను మంజూరు చేయగా, ఆ ప్రాంతాన్ని కూటమి ప్రభుత్వం పారి శ్రామిక సంస్థకు దారాదత్తం చేసిందని ఆరోపిస్తూ ఆందోళన నిర్వహించారు. పేదల కోసం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తే, కార్పొరేట్ సంస్థల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కృషి చేస్తున్నారని దొరబాబు ధ్వజమెత్తారు. రామేశ్వరం మెట్టపై ఇళ్ల పట్టాలు పొందిన పేద ప్రజలకు ప్రత్యన్మయ స్థలాలను చూపకుండానే కార్పొరేట్ సంస్థలకు ఎకరాల కొద్ది భూములను కేటాయించడం అత్యంత దుర్మార్గమని దొరబాబు ధ్వజమెత్తారు. పట్టాల రోడ్డు వేదిక తన ప్రమేయం లేకపోతే ఎమ్మెల్యే చినరాజప్ప పేదల పక్షాన పోరాటం చేయాలని దొరబాబు డిమాండ్ చేశారు. పట్టారా రద్దు పై ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన అనంతరం కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందించారు. అక్కడ పట్టాలో ఉన్న ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాన్ని అప్పగించాలని, అప్పుడు మాత్రమే కార్పొరేట్ సంస్థల వ్యవహారం చూసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందించారు. పేద ప్రజలకు మద్దతుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజా పోరాటాన్ని సాగిస్తుందని దొరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నెక్కంటి సాయిప్రసాద్, ఆవాల లక్ష్మీ నారాయణ, జాన్ మోజేష్, షేపెని సురేష్, బొబ్బ



రాడ సత్తిబాబు, పాగా సురేష్ కుమార్, ఇరుసు మళ్ళ సాయి సత్యనారాయణ, తలారి దొరబాబు, లింగం శివప్రసాద్, చిట్టి మాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






## సప్పా 'బొమ్మ గుండె ఆగింది'
# కథకు జాతీయ పురస్కారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

రాజమహేంద్రవరం నగరానికి నాట్య రంగంలో అంతర్జాతీయ ఖ్యాతిని అందించిన విఖ్యాత నాట్య పండితుడు, పరిశోధకుడు, సంగీతం, చిత్రలేఖనాలలో దిట్ట, బహు కళావేత్త డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్. ఇప్పటికే 30 గ్రంథాలు రచించి విఖ్యాతి గాంచారు. ఇటీవల ఆయన రచించిన గ్రంథాలకే కాక, కథలకు జాతీయ పురస్కారాలను అందుకోవడం విశేషం. గత సంవత్సరం' ప్రి వెడ్డింగ్ షూట్' కథకు జాతీయ పురస్కారం లభించింది. ఈ ఏడాది వాసా ఫౌండేషన్ నిర్వహించిన జాతీయ స్థాయి కథల పోటీలలో డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ రచించిన 'బొమ్మ గుండె ఆగింది' కథకు ప్రథమ బహుమతి లభించింది. సప్పా సామాజిక అంశాలు నేపథ్యంలో కేవలం 12 కథలు మాత్రమే రచిస్తే ఇప్పటికీ రెండు కథలు జాతీయ పురస్కారాలు అందుకోవడం రాజమహేంద్రవరం నగరానికే గర్వకారణం. హైదరాబాదు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని నందమూరి తారక రామారావు కళావేదికపై వాసా పౌండేషన్ ఈ నెల 6తేదీ సాయంత్రం 6గంటలకు ఈ పురస్కారం అందివ్వనున్నారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నిత్యానందరావు, తెలంగాణ రాష్ట్ర సలహాదారు రమణాచారి, ప్రముఖ కవి సుధామ, ముదిగొండ సుజాత రెడ్డి తదితరుల చేతుల మీదుగా డాక్టర్ సప్పా ఈ పురస్కారాన్ని అందుకుంటారు. జాతీయ ఉత్తమ కథగా ప్రథమ బహుమతి రూ.5 వేలు నగదు, జ్ఞాపిక, పట్టు శాలువాతో సప్పాను సన్మానిస్తారు. రాజమహేంద్రవరంలోని అనేక రంగాల ప్రముఖులు సప్పాకు అభినందనలు తెలిపారు.



## ఐలు ఆధ్వర్యంలో
# ఏఐబిఈ మోడల్ పరీక్ష

**కాకినాడ ( మనసులో మాట) జూన్ 2**

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్( ఐలు) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఏఐబిఈ మోడల్ పరీక్ష స్థానిక కాకినాడ బార్ అసోసియేషన్ సమావేశ హాల్లో మంగళవారం జరిగింది. ఈనెల 7న బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించే ఏఐబిఈ పరీక్షకు సన్నద్ధమయ్యే వారు ఈ మోడల్ పరీక్షలో హాజరయ్యారు . ఈ పరీక్ష ద్వారా ఏఐబిఈ పరీక్ష కు ముందుగా వారి సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి, లోపాలను అధిగమించ డానికి చక్కని అవకాశం అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్( ఐలు) జిల్లా అధ్యక్షుడు మేడపాటి ధర్మారెడ్డి తెలిపారు.

కాకినాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి .రామచంద్ర రాజు చేతుల మీదుగా ప్రశ్నాపత్రం ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిమెళ్ళ శ్రీ భాస్కరా చార్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె. నాగజ్యోతి ఏ. కె .ఎన్ .మల్లేశ్వరరావు, రాగాల శివ జిల్లా నాయకులు దుర్గ భవాని సుదిన శ్రీనివాస్ కె సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "వెన్నుపోటు"కు
# రెండేళ్లు..!



- **-తూర్పు గోదావరి జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

చంద్రబాబు నాయుడు.. కూటమి ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి వెన్నుపోటు పొడిచారని, బాబు పొడిచిన 'వెన్నుపోటు'కు రెండేళ్లు అని తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూటమి ప్రభుత్వ వంచన పై ప్రజలకు వివరించేందుకు సన్నద్ధమైందన్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణను జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెల్లుబోయిన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల అయిందని, ఈ వెన్నుపోటుకు రెండేళ్ల అయిందని ప్రజలు చర్చించుకుంటున్నారని ఈ సందర్భంగా చెల్లుబోయిన వేణు అన్నారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిళారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, నక్కా రాజబాబు, గిరిజాల బాబు, అద్దంకి ముక్తేశ్వర రావు, తోట రామకృష్ణ, అంగాడ సత్యప్రియ, మార్తి లక్ష్మి, సయ్యద్ రుఖియా, చాప రాజా, ఓడూరి రామకృష్ణ, ముద్దాల అను, బొప్పన సుబ్బారావు, వాసంశెట్టి శ్రీను, మేడిశెట్టి కిరణ్, కల్లూరి చైతన్య, డాక్టర్ చొల్లంగి సత్యగిరి, దాసరి ధర్మ, ముత్యాల జాన్, మేరప రమేష్, కొల్లి వెంకటరత్నం, కోటిపల్లి రవి, పెంకే సురేష్, మార్తి నాగేశ్వరరావు, హమీద్ బాషా, షేక్ మస్తాన్, పేట రామకృష్ణ, దొడ్డి సతీష్, పాలిక అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈలి గోపాలాన్ని పరామర్శించిన
# చెల్లుబోయిన వేణు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

రాజమహేంద్రవరం రూరల్కడియం మండలం సీనియర్ నాయకుడు, వ్యవసాయ సంఘం మాజీ డైరెక్టర్ ఈలి గోపాలరావును తూర్పు గోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ పరామర్శించారు. కొంత కాలంగా వెన్నుపూస సమస్యతో బాధపడుతున్న గోపాలాన్ని పరామర్శించారు. పార్టీలో చురుకుగా ఉండే మీలాంటి నాయకులు ఇలా ఆరోగ్య సమస్యతో ఇంటికి పరిమితం కావడం చాలా బాధాకరమన్నారు. గోపాలం త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని కోరుకుంటున్నానని చెల్లుబోయిన ఆకాంక్షించారు.





# మైనర్ బాలికకు అబార్షన్ చేసిన కేసు విచారణ

**అమలాపురం(మనసులో మాట) జూన్ 2:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఒక మైనర్ బాలికకు అబార్షన్ చేశారనే ఆరోపణపై మంగళవారం విచారణ కమిటీ ఆసుపత్రిలో డాక్టర్ లంకె శిరీష ఆసుపత్రిలో పని చేసిన నర్సు ఆయాలను విచారించారు. గత నెల 25వ తేదీన ఆసుపత్రిలో మామిడికుదురు మండలం నగరం గ్రామానికి చెందిన ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఒక మైనర్ బాలికను అదే సామాజిక వర్గానికి చెందిన యువకుడుతో ప్రేమ పేరుతో అక్రమ సంబంధం ఏర్పరుచుకుని ఆ మైనర్ బాలికను గర్భవతిని చేసి బాలికకు అబార్షన్ చేయించడానికి ఆస్పత్రికి తీసుకువచ్చి అబార్షన్ చేయించాడనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈకేసుకు సంబంధించి జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఇన్చార్జి ఆర్డీవో మమ్మీ డిఎంహెచ్వో దుర్గారావు దొర డి సి హెచ్ ఎస్ కార్తీక్ అదనపు డి ఎంహెచ్వో భరత్ లక్ష్మి చిల్డ్రన్ హోమ్ కేర్ కమిషన్ మెంబర్ నాగ మానసలను విచారణ కమిటీగా జిల్లా కలెక్టర్ నియమించారు. ఈ కమిటీ సభ్యులు మంగళవారం ఆస్పత్రిలో రికార్డులు పరిశీలించి డాక్టర్ శిరీష సిబ్బందిని విచారించామని ఆర్డిఓ మమ్మీ విలేఖర్లకు తెలిపారు. శిరీష పి గన్నవరం మండలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో డాక్టర్ గా పనిచేస్తున్నారని అక్కడ కూడా విచారించవలసిఉందని ఆమె తెలిపారు. ఈ విచారణ పూర్తయిన తర్వాత పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామనిఆర్డీవో మమ్మీ తెలిపారు.

## జోగ సూరిబాబుకు పీహెచ్డీ అవార్డు



**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ నుండి జోగ సూరిబాబు పీహెచ్డీ పూర్తి చేశారు. పీహెచ్డీ అవార్డును వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ పరిశోధన విద్యార్థి జోగ సూరిబాబుకు ప్రదానం చేసి వివరాలు తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ నుండి సూరిబాబు పీహెచ్డీ పూర్తి చేశారని అన్నారు. "గ్రీన్ అప్రోచ్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ మెటల్ ఆక్సైడ్ డెకరేటెడ్ కార్బన్ డాట్ నానో కాంపోజిట్స్ ఫర్ ఫొటో కాటలిటిక్ డీగ్రేడేషన్ ఆఫ్ ఆర్గానిక్ పొల్యూటెంట్స్ అండ్ బయోలాజికల్ అప్లికేషన్స్" అనే అంశంపై తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు మార్గదర్శకులుగా వ్యవహరించిన రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే దీప్తి అభినందనలు తెలిపారు. పరిశోధన ఫలితాలు పర్యావరణ పరిరక్షణకు, అలాగే బయోమెడికల్ అనువర్తనాలకు కూడా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా జోగ సూరిబాబుకు గైడ్, ఇతర అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు అభినందనలు తెలిపారు.

# అనుమతి లేని చర్చిని తొలగించాలి

- **హిందూ సంఘాల డిమాండు**

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

హిందువులు అధికంగా ఉండే నివాసాల మధ్య ఎటువంటి అనుమతులు లేని చర్చిని ఏర్పాటు చేసి వివాదాల సృష్టిస్తున్నారని అందువల్ల ఆ అనుమతి లేని చర్చిని తొలగించి ప్రశాంత వాతావరణము కాపాడాలని వివిధ హిందూ సంఘాలకు చెందిన నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు. కాకినాడ లోని రమణయ్యపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఈశ్వర్ నగర్లో ఇంటి నిర్మాణం పేరుతో అనధికార చర్చిని ఏర్పాటు చేసి కోర్టు వివాదంలో ఉన్నా దానిని తెరవడానికి ప్రయత్నిస్తున్నారని అందువల్ల వారిపై చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాల నాయకులు రిమాండ్ చేశారు. స్థానిక ఈశ్వర నగర్ సత్తమ్మ గుడి ఆలయంలో ఈ వివాదంకు సంబంధించి విలేకరులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా హిందూ ధర్మా రక్ష సమితి రాష్ట్ర అధ్యక్షుడు చేదులూరి గవరయ్య బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, అక్కడ స్థానిక సీనియర్ న్యాయవాది పి నాగేశ్వరరావులు ఈ వివాదాన్ని వివరించారు. అనుమతులు తీసుకొని చర్చి కొనసాగిస్తున్నారన్నారు. అక్కడే స్థానిక అనుమతులు లేకుండా చర్చి ఏర్పాటు నిబంధనలకు విరుద్ధమని వారు చెప్పారు. పంచాయతీ పరిధిలో ఎటువంటి గ్రామసభ నిర్వహించకుండా జరిగినట్టుగా నివేదికలు రాసి ప్రభుత్వానికి పంపడం వల్ల ఈ సమస్య అధికమైందని వారు చెప్పారు. జిల్లా కలెక్టర్లు మారినప్పుడల్లా ఏదో ఒక వినతిపత్రం ఇచ్చి, తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందంటూ చర్చి నిర్వహిస్తు న్నారన్నారు. చర్చిని హిందువుల ఇళ్ల మధ్యలో ఏర్పాటు చేయకూడదని అక్కడ ఎటువంటి సభలు సమావేశంలు జరుపకూడదని నిబంధనలు ఉన్నా వాటిని ఆ చర్చి నిర్వాహకులు పాటించట్లేదని చెప్పారు. చర్చి నిర్వాహకులు ఒకసారి చర్చని మరోసారి ఇల్లు అంటూ ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. ఆ చర్చి తొలగించే వరకు న్యాయపోరాటం చేస్తామని గవరయ్య, విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావులు తెలిపారు. ఈ సమావేశంలో విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డి వెంకటేశ్వరరావు నాయకులు ముత్తా నవీన్ అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- **ఈవో సి.ఐ.టి.యు వినతి**

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్మికుల జీతాలు ఆన్లైన్ చేయడం కోసం స్వర్ణ గ్రామ పంచాయతీ ఆన్లైన్ సైట్ ను ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా కార్మికులకు అమలయ్యే పిఎఫ్ ఈఎస్ఐ కోసం ప్రత్యేక ఆప్షను ఇవ్వక పోవడం వల్ల కార్మికుల జీతాలు మూడు నెలలుగా (మార్చి, ఏప్రిల్, మే) బకాయి ఉన్నాయి. బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలని పి.ఎఫ్ ఈ.ఎస్ఐ అమలు చేయాలని కోరుతూ వలసపాకల ఈవో సత్యనారాయణకు పంచాయతీ కార్మికులు సిఐటియు నాయకత్వం వినతి పత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ కార్యదర్శి చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల గ్రామ స్థాయిలో పంచాయతీ కార్మికులు మూడు నెలల జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంచాయతీ కార్మికులు జీతాలే తక్కువైతే మరీ మూడు నెలలుగా ఇవ్వకపోవడం దారుణం అన్నారు. పంచాయతీ కార్మికులు ఏళ్ల తరబడి పనిచేసిన ప్రతి సంవత్సరం టెండర్ విధానం అమలు చేయడం వల్ల కార్మికుల జీతాలు పెరగడం లేదన్నారు. జీవిత కాలం పనిచేసిన కార్మికులు పర్మనెంట్ అవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే పంచాయతీ కార్మికు లందరికీ ప్రతి నెల ఒకటో తేదీన జీతం వేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికు లందరికీ పి.ఎఫ్ ఈ.ఎస్ఐ కచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వర్ణ గ్రామపంచాయతీ ఆన్లైన్ సైట్ ను మార్పులు చేసి కార్మికులు జీతాలు ఇచ్చే విధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వలసపాకల పంచాయతీ వర్కర్స్ గంగరాజు గణపతి గణేష్ శ్రీను బుల్లి రాజు వీరబాబు దుర్గ నాగేశ్వరరావు సుబ్రహ్మణ్యం సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎం..'ఉన్నంతలో సాయం'



**కాకినాడ, (మనసులో మాట) జూన్ 2 :**

సిపిఎం కాకినాడ నగర కమిటీ సారద్యం లో మంగళవారం ఉదయం దుమ్ములుపేట లో "ఉన్నంతలో సాయం" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కాకినాడ నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కార్మిక హక్కుల రక్షణ కొరకు సిపిఎం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందే అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పీడిత ప్రజల ప్రియతమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఆయన వర్ధంతి సందర్భంగా గత 3 సంవత్సరాలు గా ఉన్నంతలో సాయం ఉన్నంత వరకు చేద్దాం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కాకినాడ నగరం లో కొంతమంది మానవతావాదులు ఉపాధ్యాయులు తమ ఇండ్లలో అవసరం లేని ఉపయోగించని బట్టలు సామాగ్రి పుస్తకాలు సిపిఎం కార్యాలయానికి అందచేయడం జరుగుతుందన్నారు. వాటిని అవసరమైన వారికి అందించే ఏర్పాటు సిపిఎం కార్యకర్తలుగా తాము చేస్తామన్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమం దుమ్ములుపేట పెద్దమ్మ కాలనీ శ్రీరామ సెంటర్ లలో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మానవతా వాదులు ఉపాధ్యాయులు బోటు క్లబ్ వాకర్స్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మలక వెంకటరమణ మేడిశెట్టి వెంకటరమణ నాగలక్ష్మి వేణు సత్యానందం తదితరులు పాల్గొన్నారు,



# 12 నుండి.. 'మన వార్డు - మన ఆదిరెడ్డి'



- -ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..
- -వార్డుల వారీ కార్యాచరణకు శ్రీకారం
- -మీడియా సమావేశంలో టీడీపీ నేతలు మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

నగర చరిత్రలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రత్యేక నాయకుడని, నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవంలో ఇలాంటి నాయకుడిని చూడలేదని టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, గౌతమీ జీవ కారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 12నుంచి నగరంలో ప్రారంభం కానున్న 'మన వార్డు మన ఆదిరెడ్డి' కార్యక్రమం వివరాలు తెలిపేందుకు స్థానిక గోరక్షణ పేటలోని శ్రీకారం ఫంక్షన్ హాల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మజ్జి రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు, నాయకులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని తెలిపారు. ప్రతి వార్డులో కార్యకర్తలను, నాయకులను కలసి వారి వ్యక్తిగత, కుటుంబ, రాజకీయ సమస్యలను తెలుసుకుని పరిష్కరించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటికే దేవదాయ శాఖ కమిటీలలో సుమారు 140 మందికి బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, డైరెక్టర్ పదవులు, రాష్ట్ర, జిల్లా కమిటీలలో కూడా కార్యకర్తలకు ప్రాతినిధ్యం కల్పించినట్లు చెప్పారు. జనసేన, బీజేపీ, టీడీపీల నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి కమిటీలో కూటమి భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. చిన్న సమస్య అయినా, పెద్ద సమస్య అయినా కార్యకర్తలు నేరుగా ఎమ్మెల్యేకు తెలియజేసేలా వ్యవస్థను రూపొందించామని చెప్పారు. సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 12 నుంచి ప్రారంభమయ్యే 'మన వార్డు మన ఆదిరెడ్డి' కార్యక్రమానికి సంబంధించిన నెల రోజుల షెడ్యూల్‌ను విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

**మొదటి విడతలో ..**

మొదటి వారంలో 1, 2 వార్డులు ఒకసారి, 21, 22, 23 వార్డులు ఒకసారి. రెండవ వారంలో 38, 40 వార్డులు ఒకసారి, 45, 46... వార్డులు ఒకసారి. మూడవ వారంలో 47, 44 వార్డులు ఒకసారి, 14, 15 వార్డులు ఒకసారి. నాల్గవ వారం..48, 49 వార్డులు ఒకసారి 24, 25 వార్డులు ఒకసారి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల ప్రాంతాలలోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజల్లో ఉన్న భయాందోళనలను తొలగిస్తూ వారికి అండగా నిలుస్తామన్నారు. సారా నిర్మూలన, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వివరించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాల నేపథ్యంలో ప్రధాన రహదారుల సమస్యలను అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. మరో ఘటన జరిగే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ కార్యకర్తల సంక్షేమం లక్ష్యంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేపట్టిన "మన వార్డు మన ఆదిరెడ్డి" కార్యక్రమానికి ప్రజలు, పార్టీ శ్రేణులు సంపూర్ణ సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 1987లో తాను కౌన్సిలర్‌గా ఎన్నికైనప్పటి నుంచి అనేక మంది రాజకీయ నాయకులను, వివిధ పార్టీల నాయకత్వ శైలులను దగ్గరగా పరిశీలించే అవకాశం తనకు లభించిందన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక మంది నాయకులను చూసినప్పటికీ, ప్రజలతో మమేకమయ్యే విధానం, అందరినీ కలుపుకుని ముందుకు సాగే తీరు, వినయంతో వ్యవహరించే స్వభావం ఆదిరెడ్డి శ్రీనివాస్‌లో ప్రత్యేకంగా కనిపిస్తోందన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే లక్ష్యంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి చేపట్టిన "మన వార్డు మన ఆదిరెడ్డి" కార్యక్రమం ఆదర్శవంతమైందని కొనియాడారు. అలాంటి ప్రజానాయకుడికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆదిరెడ్డి వాసు, ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వీరరాఘవులు, ఆదిరెడ్డి భవాని రాజకీయ ప్రస్థానాన్ని తాను సమీపంగా గమనించానని చెప్పారు. ఆ కుటుంబం ప్రజాసేవే ప్రధాన ధ్యేయంగా తీసుకుని పనిచేస్తోందన్నారు.

ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఆదిరెడ్డి వాసు ఎంతో వినయంగా వ్యవహరిస్తారని, పెద్దలను గౌరవించే సంస్కారం ఆయనలో స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. తాము గౌరవంతో నమస్కరిస్తే, వెంటనే ఆప్యాయంగా భుజంపై చేయి వేసి పలకరించే నాయకత్వ లక్షణం ఆయన సొంతమని చెప్పారు. యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఆదిరెడ్డి వాసు భవిష్యత్తులో మరింత ఉన్నత రాజకీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ పనిచేస్తున్నారన్నారు. "మీ భద్రత నా బాధ్యత" కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించారన్నారు. దీని వల్ల నగరంలో క్రైమ్ రేట్ తగ్గుముఖం పట్టిందన్నారు. నగరంలోని ప్రతి ప్రాంతంలో పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారని చెప్పారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు కొత్త క్రీడలను పరిచయం చేస్తూ, క్రీడా మైదానాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి వార్డులో పర్యటిస్తూ అక్కడి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, అన్ని శాఖల అధికారులతో పాటు కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రతి రోజు ఉదయం నుంచే శానిటేషన్, తాగునీటి సమస్యలపై దృష్టి సారిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అవసరాలను తెలుసుకుని వాటికి అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తున్నారని చెప్పారు. కాగా "మన వార్డు మన ఆదిరెడ్డి" కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువై, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముందుకు సాగుతున్నారని సమావేశంలో నేతలు స్పష్టం చేశారు. అనంతరం 'మన వార్డు మన ఆదిరెడ్డి' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు ద్వారా పార్వతి సుందరి, కోరుమిల్లి విజయ శేఖర్, కడలి రామకృష్ణ, తంగెళ్ల బాబి, కోసూరి చండి ప్రియ, కప్పల వెలుగు కుమారి తదితరులు పాల్గొన్నారు.



## అపరిశుభ్రత ఆరోగ్యానికి హానికరం

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

అపరిశుభ్రత ఆరోగ్యానికి హానికర మైనందున ఇంట్లో గదులతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఫార్మాసిస్టు శ్రీవాణి అన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహిళల అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మంగళవారం అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా సీజనల్ వ్యాధుల నుంచి బయట పడవచ్చు అని అన్నారు. ఎండల తీవ్రత ఇంకా ఉన్నందున నూనె పదార్థాలు వేపుళ్ళు కారం మసాలా వంటివి సాధ్యమైనంత వరకు తగ్గించి తీసుకోవాలన్నారు. తప్పని సరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు తీసుకు వెళ్లాలని కాటన్ దుస్తులు ధరించాలని శ్రీవాణి తెలిపారు. అనంతరం బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్ సూర్యనారాయణ చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మహంతీర్ కు ఇండియన్ ఐకాన్ అవార్డు ప్రదానం

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) జూన్ 2 :**




తాడేపల్లిగూడెంకు చెందిన వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చిరివెళ్ల సాయి మహంతీర్ ఇండియన్ ఐకాన్ అవార్డును అందుకున్నారు. హైదరాబాదులోని విశ్వేశ్వరయ్య భవన్లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేసినట్లు మహంతీర్ మంగళవారం తెలిపారు. సామాజిక సేవ, యువజన సాధికారిత, నాయకత్వ రంగాల్లో తాను అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డు అందజేసినట్లు వివరించారు. తన ఈ విషయంలో తల్లిదండ్రులు చిరివెళ్ల సుభాష్ చంద్రబోస్ నాగమణితో పాటు అసోసియేషన్ చైర్మన్ ఇంద్రనీయులు శివ వరప్రసాద్, వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులు సహకారం ఉందన్నారు.

యువతలో సేవా భావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. విద్యార్థులు, యువత, సమాజ హితానికి కట్టుబడి పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన సాయి మహంతీర్‌కు ఈ అవార్డు రావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం ద్వారా ఆయన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల అసోసియేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# సురక్షిత ప్రసవాలే లక్ష్యం.. వైద్యాధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

- ఆరోగ్యకరమైన తల్లి,శిశువు సుభవిష్యత్తుకు వైద్యాధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలి

**ఏలూరు, జూన్ 02(మనసులో మాట)**



జిల్లాలో తల్లి,శిశు మరణాలను పూర్తిగా నివారించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న "ప్రాజెక్టు మాతృ జీరో ఐఎంఆర్, ఎంఎంఆర్ పైలట్ ప్రాజెక్టు" అమలుపై జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు,వైద్యాధికారులుతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడంతో పాటు శిశువులు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తల్లి ,శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అధికప్రమాద (హైరిస్క్) గర్భిణులను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చెయ్యడం, ప్రసవాలకు ముందు మరియు తరువాత అవసరమైన వైద్యసేవలు అందించడం, సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించడం, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలుపై జిల్లా కలెక్టరు అధికారులకు దిశానిర్దేశం చేశారు. హైరిస్క్ గర్భిణులను ప్రసవానికి ముందు ఒక నెలపాటు రోజువారీగా ఆరోగ్యపరంగా పర్యవేక్షించాలని, ప్రతి హైరిస్క్ గర్భిణీస్త్రీలను పర్యవేక్షణ కోసం ఒక అడాప్షన్ అధికారిని నియమించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు జిల్లాలో వినూత్న కార్యక్రమంగా నూజివీడు క్లస్టర్ పరిధిలో ఈ ప్రాజెక్టును పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని అన్నారు. నూజివీడు క్లస్టర్ పరిధిలోని 11 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో మొత్తం 1,635 మంది గర్భిణులను గుర్తించగా, వారిలో 790 మందిని హైరిస్క్ గర్భిణులుగా గుర్తించినట్లు వెల్లడించారు. జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల్లో ప్రసవాలకు సిద్ధంగా ఉన్న 624 మంది గర్భిణుల్లో 315 మంది హైరిస్క్ గర్భిణులుగా గుర్తించ బడ్డారని, వీరందరికీ సురక్షిత ప్రసవాలు జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు అమలులో సాధించవలసిన పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటిపరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలుపై అధికారులతో చర్చించారు. జిల్లాలో తల్లి, శిశు ఆరోగ్య సూచికలను మెరుగు పరచడంలో ప్రతిశాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గర్భిణీస్త్రీలు ఆరోగ్యపరిరక్షణలో భాగంగా యోగాను, ఎక్సర్సైజులు తో పాటు కొద్ది సమయం నడకను తప్పక పాటించేలా చూడాలని అన్నారు. డెలివరీ అయిన తర్వాత 40 రోజులు పాటు మాతాశిశు గృహాలకు తప్పనిసరిగా వెళ్ళి వైద్య సేవలు, సూచనలు సలహాలు అందిస్తూ, పౌష్టికాహారం తీసుకోవలసిన జాగ్రత్తలుపై తెలియ చెప్పాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.



# 'ఆపరేషన్ దండాయన' ప్రారంభించిన ఎస్పీ బిందు మాధవ్

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు బాలికల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ మహిళలపై జరుగుతున్న నేరాలలో నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడేలా ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో మహిళ శిశు భద్రత విభాగం ఐజీపీ బి.రాజకుమారి పర్యవేక్షణలో "స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ విధానాన్ని ఏపీ పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు మహిళా శిశు భద్రతా విభాగం ఐజీపీ బి.రాజకుమారి పర్యవేక్షణలో "ఆపరేషన్ దండాయన"ను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ పోలీసు అధికారుల సమక్షంలో ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు గృహ హింస పోక్సో కేసుల్లో తదితర నేరస్తులపై నిఘాకు నేరాల నియంత్రణకు శక్తి కార్యక్రమాలలో భాగంగా "ఆపరేషన్ దండాయన" ను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు.మహిళలపై జరిగే నేరాలపై జీరో టోలరెన్స్ పాలసీ సత్వర విచారణ నేరస్తులకు కఠిన శిక్షలు విధించడం నేరస్తుల కదలికలపై నిఘా పెట్టడం ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యం. మహిళలపై నేరాలకు సంబంధించిన ప్రతి కేసులో 60 రోజుల్లోగా చార్జిషీట్ దాఖలు చేసి, సంచలన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి శిక్షలు పడేలా చూడడం, బాధిత మహిళలకు ఎన్జీవోల సహకారంతో కౌన్సెలింగ్ న్యాయ సహాయం అందించడం తో పాటు పునరా వృత నేరస్తులు అనుమానితుల పై సెక్సువల్ అఫెండర్ షీట్లు తెరవబడును. సెక్స్ షీట్ హోల్డర్స్ పై నిరంతరం నిఘా కొనసాగును. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ "మహిళలపై నేరాల విషయంలో మా వైఖరి (జీరో తోలేరాన్స్ పాలసీ ) కన్విక్షన్ బేస్ట్ పోలీసింగ్ నినాదంతో నిందితులు ఎంతటి ప్రభావశీలురైనా కఠినంగా శిక్షిస్తాం. ప్రతి బాధితురాలికి న్యాయం జరిగే వరకు "ఆపరేషన్ దండాయన" నిరంతరం కొనసాగుతుంది అని భరోసా కల్పించి స్పష్టం గా వివరించారు . మహిళా భద్రత కోసం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఎలాంటి నేరాన్ని ఉపేక్షించవద్దని ఏపీ డీజీపీ పోలీస్ శాఖకు ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమం లో కాకినాడ (ఏ ఆర్) అడిషనల్ ఎస్పి ఎస్. శ్రీనివాసరావు కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ దేవ్ రాజ్ మనీష ఎస్పి డిఎస్పి కెవివి సత్యనారాయణ కాకినాడ ఏఆర్ డిఎస్పి వి జి శ్రీహరి రావు డీ సీఆర్బీ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాసరావు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి దుర్గాప్రసాద్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎమ్ నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



**ఆపరేషన్ దండాయన గురించి వివరణ**
**'ఆపరేషన్ దండాయన' ప్రారంభం**

ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో మహిళా శిశు భద్రత విభాగం ఐజీపీ బి. రాజకుమారి పర్యవేక్షణలో ప్రారంభం. స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ మహిళలపై నేరాల్లో నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడేలా పకడ్బందీగా అమలు చేసి 60 రోజుల గడువు లోగా మహిళలపై నేరాలకు సంబంధించిన ప్రతి కేసులో చార్జిషీట్ దాఖలు తప్పనిసరి చేస్తాం అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు సంచలన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి త్వరితగతిన శిక్షలు పడేలా కృషి చేయడం నేరస్తులపై నిఘా పునరావృత నేరస్తులు అనుమానితులపై సెక్స్ సెక్సువల్ అఫెండర్ షీట్లు తెరవడం వారిపై నిరంతర నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. సాంకేతిక నిఘా జియో ట్యాగింగ్ నైబర్ హుడ్ వాచ్ ద్వారా ప్రజల భాగస్వామ్యంతో భద్రత ముఖ్యం అన్నారు. బాధితులకు సహాయం ఎన్జీవోల సహకారంతో కౌన్సెలింగ్ న్యాయ సహాయం అందించడం డీజీపీ హెచ్చరిక మహిళల పై నేరాల విషయంలో జీరో టాలరెన్స్ పాలసీఅమలు చేస్తామని తెలిపారు. నిందితులు ఎంతటి ప్రభావశీలులైనా కఠినంగా శిక్షిస్తామన్నారు. ప్రతి బాధితురాలికి న్యాయం జరిగే వరకు ఆపరేషన్ దండాయన కొనసాగింపు జరుగుతుందని ఎస్పి బిందు మాధవ్ స్పష్టంగా చేసారు.



# బాస్కెట్ బాల్ కోర్టులు నిర్మిస్తాం

- రావులపాలెం, కొత్తపేటలో..
- విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమే

**కొత్తపేట (మనసులో మాట )జూన్ 2**

కొత్తపేట బాయ్స్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన బాస్కెట్బాల్ ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపులో ఎమ్మెల్యే బండారు కొత్తపేట బాయ్స్ హైస్కూల్లో బాస్కెట్బాల్ కోచింగ్ వేసవి ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రశంసించారు. శిక్షణ ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సోమవారం ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 120 మంది చిన్నారులు ఈ బాస్కెట్బాల్ శిక్షణ ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు.కొత్తపేటకు బాస్కెట్ బాల్ కు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. కొత్తపేటలో బాస్కెట్ బాల్ పోటీలు అధికంగా జరిగేవని, ప్రేక్షకులు తరలివచ్చి వీక్షించేవారని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.విద్యార్థి దశలో క్రీడలు, చదువు రెండింటికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు, వ్యాయామం పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడతాయన్నారు. విద్యార్థులు ఒక్కొక్కరిలో ఒక్కొక్క నైపుణ్యం ఉంటుందని వాటిని బయటికి తీసి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు.క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల దేశస్థాయిలో రాణించవచ్చన్నారు. దానికి ఉదాహరణ అమలాపురానికి చెందిన రంకిరెడ్డి సాయి సాత్విక్ అన్నారు.బాస్కెట్ బాల్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించిన గనిరాజు, గాంధీ, కోచ్ లను అభినందించారు. కొత్తపేట, రావులపాలెం లలో రెండు బాస్కెట్ బాల్ కొత్త కోర్టుల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.

# డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

**జగ్గంపేట (మనసులో మాట) జూన్ 2:**

జగ్గంపేటలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సేవా స్ఫూర్తితో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి భోజనం అందజేశారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ స్వయంగా భోజనం వడ్డించి ప్రజలతో మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, గాది నాగరాజు, పులి ప్రసాద్, టాటా శ్రీను, డ్రిల్ మాస్టారు, కొలమూరు బుజ్జి, గోకేడ పండు జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# గ్రామీణ అభివృద్ధికి
## కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **కొత్తపేట కమ్మిరెడ్డి పాలెం వాడపాలెం రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు**

**కొత్తపేట (మనసులో మాట )జూన్ 2**

గ్రామాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. పల్లెల్లో రహదారుల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు ఇలా గ్రామాలకు అవసరమైన ప్రతీ సౌకర్యాన్ని ప్రభుత్వం కలిపిస్తుందన్నారు. ఇటీవలే రూ.3కోట్లతో నూతనంగా నిర్మించిన కమ్మిరెడ్డి పాలెం వాడపాలెం రహదారిపై కొత్తగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

# విశ్రాంత జీవితం సుఖ సంతోషాలతో గడపాలి

- **కాకినాడ జిల్లా ఎస్.పి. జి.బిందు మాధవ్**

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

పోలీస్ శాఖ లో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు అధికారులను మంగళవారం జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ లో సుదీర్ఘ కాలం పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు అధికారుల జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ వారు చేసిన సేవలను గూర్చి మాట్లాడుతూ వారి జీవితం ప్రజా సేవకు అంకితం చేసారని కొనియాడారు . జిల్లా పోలీస్ కార్యాలయం లో జరిగిన వారి పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .

పదవీ విరమణ పొందిన వారిలో కాకినాడ III టౌన్ ఎస్సై కె. విజయ్ కుమార్ కాకినాడ I టౌన్ ఎస్సై సి. హెచ్. కుమార్ కాకినాడ పోర్ట్ ఎస్సై ఎ. సూర్య ప్రకాష్, ట్రాఫిక్ -వన్ ఎస్సై కె. అప్పారావు ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ కె. నారాయణరావులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జి బిందు మాధవ్ ఆయా అధికారులను దుశ్శాలువాలు జ్ఞాపికలతో సత్కరించి వారి సుదీర్ఘ సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో వారు చూపిన నిబద్ధతను అభినందిస్తూ వారి తదుపరి విశ్రాంత జీవనం సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ ఎం. నరసింహమూర్తి కె. వెంకటరావు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.వి.వి. సత్యనారాయణ మూర్తి ఎస్పీ సీసీ ఎస్. రాంబాబు జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.





# ఇద్దరు మహిళల సజీవ దహనం కేసు..

- **అన్ని కోణాల్లో దర్యాప్తు : ఏఎస్పీ సుష్మిత**

**రంపచోడవరం ( మనసులో మాట) జూన్2.**

పోలవరం జిల్లా వేలేరుపాడు మండలంలో సోమవారం అర్ధరాత్రి ఇద్దరు మహిళల సజీవ దహనం విషయంలో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి నిజానిజాలు వెల్లడిస్తామని ఏఎస్పి సుస్మిత పేర్కొన్నారు. జరిగిన సంఘటనను అధికారుల ద్వారా సమాచారం అందుకున్న ఏ.ఎస్.పి హుటాహుటిన వేలేరుపాడు లోని సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మృతుల కుటుంబీకులతో మాట్లాడి వారి అభ్యర్థన మేరకు అన్ని రకాల దర్యాప్తులను కొనసాగిస్తామని ఇందుకుగాను విజయవాడ నుంచి క్లూస్ టీం ను రంగంలోకి దింపడం జరుగుతుందన్నారు. పోస్టుమార్టం నిర్వహించినందున ఆ విధంగా సైతం వీరు ప్రమాదంలో మృతి చెందారా, లేక ఎవరైనా బలవంతంగా హత్య చేశారా? అన్న విషయాలు వెలుగు చూస్తాయన్నారు. ఏది ఏమైనా ఈ దుర్ఘటన చాలా బాధాకరమని ఇటువంటివి పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజలపై ఎంతైనా ఉందన్నారు. పోస్టుమార్టం అనంతరం పోలీసులు రెండు శవాలను వారి కుటుంబీకులకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వెంట సిఐ రమేష్ బాబు,ఇన్చార్జి ఎస్ఐ రాజారెడ్డి సిబ్బంది ఉన్నారు.





# పిల్లల బంగారు భవితకు పునాది ప్రభుత్వ పాఠశాలలే

**రాజోలు జూన్ 2, మనసులోమాట:**

పిల్లల బంగారం భవితకు పునాది ప్రభుత్వ పాఠశాలలేనని సిఎంఓ బొరుసు సుబ్రహ్మణ్యం అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు గ్రామం చెల్లింగివారి గూడెంలో మండల విద్యాశాఖాధికారి గుబ్బల నరసింహామూర్తి ఆధ్వర్యంలో బడి పిలుస్తుంది.. రా ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్ కి ముఖ్య అతిథిగా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బొరుసు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంఓ ఇంటింట ప్రచారం చేసి 5 సంవత్సరముల వయస్సు నిండిన పిల్లలను 1 వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల బంగారు భవితకు పునాది ప్రభుత్వ పాఠశాలలే అని ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న తల్లికివందనం, మన బడి మన భవిష్యత్తు, అత్యాధునిక తరగతి గదులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంతో విద్యార్థులకు మంచి పౌష్టికాహారం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్టు ద్వారా పిల్లలకు ఉచిత యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, షూస్, సాక్స్ వంటి సౌకర్యాలుతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయిని కె. సరస్వతీ, మండల విద్యాశాఖాధికారి ప్రసాదరావు, కాంప్లెక్స్ సెక్రటరీ డి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు కె. రాజబాబు, డి. విజయశ్రీ, ఉండవల్లి హేమ కుమారి, ఉండవల్లి శ్రీనివాస్, కె.ఫణీంద్ర కుమార్, మద్దుల మురళి, బి.ఎన్. కె.ఎస్ మూర్తి, బి. నాగేశ్వరావు, అడబాల కాశీ, కె. గణపతి, అంగన్వాడీ కార్యకర్తలు, సిఆర్ఎంటి కె. రూపవతి, అప్పారి దేవి తదితరులు పాల్గొన్నారు.



# కమ్మరి రాణి దాతృత్వం

- **పుట్టినరోజున అన్నా క్యాంటీన్ లో అన్నదానం**

**జగ్గంపేట, (మనసులో మాట) జూన్ 2:**

ఆమె ఒక రికార్డ్ అసిస్టెంట్, పుట్టినరోజున అన్నా క్యాంటీన్ లో అన్నదానం నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలిచింది.ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కమ్మరి రాణి జన్మదినోత్సవం సందర్భంగా వందనా యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు పులి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ,పుట్టినరోజున పేదలకు అన్నదానం చేయాలనే సంకల్పంతో 500 మందికి ఇక్కడ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని అందరి దీవెనలు నాపై ఉండాలని ఈ సందర్బంగా ఆమె కోరడం జరిగింది.వందనా యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు పులి ప్రసాద్, రాణి భర్త కమ్మరి చంటిబాబు కేక్ కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.అన్నదానం స్వీకరించిన పేదలు జన్మదినోత్సవం జరుపుకొంటున్న రాణి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని,మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనసారా దీవించడం జరిగింది.



# టెన్త్ లో మెరిట్ విద్యార్థికి విద్యా ప్రోత్సాహం

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) జూన్ 2 :**


పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పెంటపాడు ప్రభుత్వ పోస్ట్ బేసిక్ ఉన్నత పాఠశాలకు చెందిన దూడల చరణ్ శ్రీ సాయి పాఠశాల స్థాయిలో ప్రథమం, పెంటపాడు మండల స్థాయిలో తృతీయ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో మంగళవారం విద్యార్థి దూడల చరణ్ శ్రీ సాయిని అభినందించారు. అనంతరం విద్యార్థి సాయి విద్యాభ్యాసం నిమిత్తం తల్లి సత్యవతికి రూ.10వేలను అందజేశారు. తమ కుమారునికి ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



మనసులోమాట

# పుష్కర ఘాట్లు, రహదారులు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

- గోదావరి పుష్కరాలకు రెవెన్యూ,పోలీస్,పంచాయితీరాజ్ అధికారులు సమన్వయంతో విజయవంతంచేయాలి : కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం( మనసులోమాట) జూన్ 2:**

గోదావరి మహా పుష్కరాలు విజయవంతానికి రెవెన్యూ, పోలీస్, జల వనరులు పంచా యితీరాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు ఒక బృందంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మం గళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మం త్రులు శాఖాధిపతులతో రాష్ట్ర సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో వీడియో కా న్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాలు ఏర్పాట్లపై జిల్లా కలె క్టర్లకు జాయింట్ కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు . ఈ సందర్భంగా వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక అధికారుల ఉద్దేశించి మా ట్లాడుతూ గోదావరి మహా పుష్కరాలు 2027 ను ప్రతి ష్టాత్మకంగా నిర్వ హించాలని సూచించారు. భక్తులకు నూతన అనుభూతిని పంచేలా కోనసీ మలో పక్కా ప్రణాళికలతో ఏర్పాట్లు చేయాలన్నా రు.రాబోయే 2027 గోదావరి మహా పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందు లు కలగకుండా ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చాలని సూచించారు ఈ సందర్భంగా జిల్లాలో పుష్కర ఏర్పాట్లు ప్రాథమిక ప్రణాళికలపై ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు.ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో ఘాట్ల నిర్మాణం చేపట్టాల న్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కోనసీమ జిల్లాలో పుష్కరాల ఏర్పాట్లు జిల్లా వ్యాప్తంగా ఉన్న గోదావరి తీర ప్రాంతాల్లో భక్తుల రద్దీని అంచనా వేస్తూ పాత ఘాట్ల ఆధునీకరణతో పాటు ము ఖ్యంగా అవస రమైన చోట సరికొత్త పుష్కర ఘాట్లను నిర్మించ బోతున్నామన్నారు.

నదీ తీర ప్రాంతాల్లో భద్రతా చర్యలకు ప్రథమ ప్రా ధాన్యత ఇవ్వాలన్నారు .మౌలిక వసతుల కల్పన రవాణా సౌకర్యాలు కల్పన తో పాటుగా పుష్కర ఘాట్ల కు వచ్చే రహదారుల విస్తరణ, మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నా రు. భక్తుల వాహ నాల కోసం విశాలమైన పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాల న్నారు.పుష్కరాల సమయంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత కీలక మన్నారు ఘాట్ల వద్ద నిరంతర తాగునీటి సరఫరా, తాత్కాలిక శౌచాలయాల నిర్మాణం, ఘాట్ల ను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయడానికి ప్రత్యేక సిబ్బం దిని నియ మించడం జరుగుతుంద న్నారు.ప్రతి ప్రధాన ఘాట్ వద్ద వైద్య శిబిరాలు, 24 గంటలూ అందుబాటులో ఉండేలా అం బులెన్స్ సేవలను సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు.కోనసీమ సంస్కృతి ఉట్టిపడేలా కోనసీమ అంటేనే ఆతిథ్యాని కి, సంస్కృతికి మారు పేరని ఇక్కడికి వచ్చే కోట్లాది మంది భక్తులకు ఆధ్యాత్మి కతతో పాటుగా హోమ్ స్టే వంటి ఆహ్లా దకరమైన అనుభూతిని పంచేలా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. లైటింగ్, ఘాట్ల అలం కరణ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు .సమ న్వయంతో ముందుకు సాగుతూ పుష్కరాల విజ యవంతానికి అందరూ సమి ష్టిగా కృషి చేయాలన్నారు ముఖ్య మంత్రి వారి దార్శని కథకు అనుగుణంగా, గత పు ష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, భక్తుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జీరో ఎర్రర్ తో 2027 మహా పుష్కరాలను అద్భుతంగా నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధియాదేవి వివిధ శాఖల ఉన్న తాధికారులు పాల్గొన్నారు.

## సురక్షితంగా మహిళను స్వదేశానికి రప్పించిన కలెక్టర్

**అమలాపురం( మనసులోమాట) జూన్ 2**



డాక్టర్ బిఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం ఆనాతవరం గ్రామానికి చెందిన ఎం. వెంకట లక్ష్మి కువైట్ దేశంలో ఉపాధి నిమిత్తం వెళ్లి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ చొరవతో ఆమెను సురక్షితంగా భారతదేశానికి రప్పించడం జరిగింది. వెంకటలక్ష్మి కుటుంబ పోషణ కోసం రాంబాబు అనే ఏజెంట్ ద్వారా కువైట్‌కు వెళ్లారు. ఆమె ఉద్యోగ ఒప్పందం ప్రకారం రెండేళ్ల కాలపరిమితి డిసెంబరు 2025 నాటికి పూర్తయినప్పటికీ, యజమానులు ఆమెను స్వదే శానికి పంపకుండా నిర్బంధించారు. అంతేకాకుండా, ఆమె పనిచేసే ఇంటి నుండి మరో ఇంటికి మార్చి ఉంచడం, జీతభత్యా లు సక్రమంగా చెల్లించకపోవడం, శారీరకంగా మానసికంగా వేధించడం వంటి పరిస్థితులను ఎదుర్కొనా నన్నారు. ఈ విష యాన్ని వెంకట లక్ష్మి కుటుంబ సభ్యులు సంబంధిత ఏజెంట్‌ను సంప్రదించగా, తనకు ఎలాంటి సంబంధం లేదని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. దీంతో ఆమె తల్లి అమలాపురం కలెక్టరేట్ లో ని కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు సంబంధిత ఏజెంట్ తో పాటు ఇతర వర్గాలతో సమన్వయం చేసి, కుటుంబ సభ్యుల సహకారంతో వెంకట లక్ష్మిని సురక్షితంగా భారతదేశానికి తీసుకురావడంలో విజయవంతమయ్యారు. ఈ సందర్భంగా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి వి. సుబ్బారావు మాట్లాడుతూ, విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొం టున్న వలస కార్మికులు లేదా వారి కుటుంబ సభ్యులు వెంటనే సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. సమన్వయకర్త గోళ్ళ రమేష్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో వలస కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం సేవలు అందిస్తున్నామ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియాల సత్తిబాబు, షేక్ బీబీ సఫియా పాల్గొన్నారు.

## అక్రమ మద్యం రవాణాలో పట్టుబడిన వాహనం బహిరంగ వేలం

- ఎక్సైజ్ శాఖ సి ఐ మణికంఠరెడ్డి

**తణుకు (మనసులో మాట), జూన్ 2:**



పశ్చిమ గోదావరి జిల్లా తణుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం రవాణా కేసులో పట్టుబ డిన విలాసవంతమైన కారును బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి ఒక ప్ర కటనలో తెలిపారు. ఏలూరు డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు, జిల్లా ఎక్సైజ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ వేలం ప్రక్రియ జరుగనుంది. వాహనం వివరాలు: 57,583 కిలోమీటర్లు రీడింగ్ కలిగిన 2020 మోడల్ వోక్స్‌వ్యాగన్ పోలో టీఎస్ఐ ఎమ్ టీ, బ్లూ మెటాలిక్ రంగు పెట్రోల్ (కారు) వాహనం,బహిరంగ వేలం వేయబడునని తెలిపారు.ఈ బహిరంగ వేలం 2026 (సోమవారం)జూన్ 8 వ తేదీ ఉదయం గం. 11:00 లకు తణుకులోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో ప్రారంభమ వుతుంది. ప్రభుత్వం ఈ వాహనానికి కనీస ధర రూ. 3,00,000 లు గా నిర్ణయించింది. దీనికంటే ఎక్కువ మొత్తానికి పాట పాడిన వారికి కారును స్వాధీనం చేయనున్నట్లు తెలిపారు. వేలం దక్కించుకున్న విజేత, పాట పా డుకున్న మొత్తంతో పాటు అదనంగా 18 శాతం జీఎస్టీని అక్కడికక్కడే ప్రభుత్వానికి చెల్లించవలసి ఉంటుంది. వాహనాన్ని పరిశీలించాలన్నా లేదా ఇతర వివరాలు తెలుసుకోవాలన్నా ఆసక్తి గల అభ్యర్థులు తణుకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌ను 9490874538 నంబర్‌లో సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.

## విద్యుదాఘాతానికి గడ్డి వాము దగ్ధం

- కిర్లంపూడి మండలం వేలంకలో ఘటన

**కిర్లంపూడి (మనసులో మాట) జూన్ 2:**

కిర్లంపూడి మండలం వేలంక గ్రామానికి చెందిన దోమాల కృష్ణజడ్జికి చెందిన గడ్డి వాము విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంగళవారం అగ్నికి ఆహుతైంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గడ్డి వాము పూర్తిగా దగ్ధమైంది.సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు లోకి తీసుకురావడం జరిగింది.అయితే అప్పటికే గడ్డి వాము పూర్తిగా కాలిపోయి భారీ నష్టం జరిగినట్లు తెలుస్తోంది.స్థానికులు కూడా మంటలు ఆర్పేందుకు ప్ర యత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది.ఈ ఘటనలో రైతుకు ఆర్థికంగా చాలా నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతుకు తగిన పరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## గంటిలో ఉపాధి కూలీ మృతి

**కొత్తపేట (మనసులో మాట) జూన్ 2**

కొత్తపేట మండలం గంటి గ్రామానికి చెందిన ఉపాధి కూలీ చామకూర హనుమంతరావు గుండెపోటుతో మృతి . స్థానికుల కథనం ప్రకారం ఉపాధి హామీ పథకంలో మంగళవారం ఉదయం పనికి ఫోటో తీసుకునే సమయంలో గుండెపోటు వచ్చి ఒక్కసారిగా కుప్పకూలి మృతి. టిడిపి యువ నాయకుడు సందీప్ మృతుని కుటుంబ సభ్యులు పరామర్శించి, విషయాన్ని ఎమ్మెల్యే సత్యానంద రావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు. ఎండ వేడి గాల్పులు బారిన పడకుండా వైద్య అధికారుల సూచనలకు అనుగుణంగా ఉపాధి కూలీలంతా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు. కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, కొత్తపేట మండల పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్,బూసి భాస్కర రావు,ప్రధాన కార్యద ర్శి కడలి భీమేశ్వరరావు, గంటి గ్రామ పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.





## దోమలు వ్యాప్తి చెందకుండా పరిశుభ్రత పాటించాలి

- ఎమ్మెల్యే దేవా

**రాజోలు జూన్ 2, మనసులోమాట:**

రానున్న వర్షాకాలం సీజనులో దోమల వ్యాప్తి చెందకుండా ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఏర్పాటు చేసిన 'మలేరియా వ్యతిరేక మాసోత్సవాల' ర్యాలీ కార్యక్రమం మంగళవారం జరిగింది. మలేరియా నివారణపై సిబ్బంది ప్లకార్డులతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సఖినేటిపల్లి ప్రధాన రహదారిపై నిర్వహించిన ర్యాలీలో రాజోలు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సఖినేటిపల్లి పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సి. దుర్గా కావ్య మాట్లాడుతూ మలేరియా అనేది ఎనాఫిలిస్ ఆడదోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని, జ్వరం, చలి, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. మలేరియా నివారణకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు గుండెబోగుల పెదకాపు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వి.మల్లికార్జునరావు, రాజోలు సబ్ యూనిట్ అధికారి వై. ఆదినారాయణ, పి.హెచ్.ఎన్. సి. లలిత, హెల్త్ సూపర్‌వైజర్ పి.ఎల్.ఎన్. స్వామి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు , హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పంట కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

**కొత్తపేట (మనసులో మాట) జూన్ 2**

ఆలమూరు మండల పరిధిలోని చొప్పెల్ల 216(ఏ)నెంబర్ గల జాతీయ రహదారి చెంతన ఉన్న కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఆలమూరు ఎస్సై నరేష్ తెలిపిన వివరాలు, సుమారు 45 ఏళ్లలోపు వయసున్న వ్యక్తి గులాబి రంగు టీషర్ట్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, మృతదేహాన్ని పరిశీలిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# రేషన్ .. గ్యాస్ పంపిణీలో అక్రమాలకు తావులేదు

**అమలాపురం( మనసులోమాట) జూన్ 2:**

రేషన్ సరుకులు, వంటగ్యాస్ పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని ప్రతి డీలర్, ఏజెన్సీ నిర్వా హకులు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా పౌర సరఫ రాల అధికారి అడపా ఉదయభాస్కర్ తెలిపారు . మంగళవారం ద్రాక్షారామ పరిసర ప్రాంతాలలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఆకస్మి క తనిఖీలు కొనసాగుతా యన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిత్యావసర వస్తువుల పంపిణీ, గ్యాస్ సిలిండర్ల సరఫరా సక్రమంగా జరు గుతున్నాయా లేదా అనే అంశాలపై ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన చేశామన్నారు. ఈ తనిఖీ ల్లో భాగంగా ఆయన ముఖ్యంగా మూడు చోట్ల రికార్డులను, స్టాక్‌ను తనిఖీ చేశారు.మండల స్థాయి నిత్యావ సరాల స్టాక్ పాయింట్ పరిశీలన చేశారు.ద్రాక్షారామంలోని మండల స్థాయి నిత్యా వసర వస్తువుల నిల్వ కేంద్రాన్ని (స్టాక్ పాయింట్) డీఎస్ఓ సందర్శించారు. అక్కడ నిల్వ ఉంచిన బియ్యం ఇతర నిత్యా వసర వస్తువుల నాణ్య తను పరిశీలిం చారు. రికార్డులలో ఉన్న నిల్వల కు, గిడ్డంగిలో ఉన్న అసలు స్టాక్‌కు సరిపోయిందా లేదా అని లెక్కలు సరిచూశారు. రేషన్ దుకాణాలకు సరుకుల రవాణాలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని సిబ్బందిని ఆదేశించారు. రవీంద్ర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ తనిఖీ అనంతరం ద్రాక్షారామంలోని రవీంద్ర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీని డీఎస్ఓ తనిఖీ చేశారు. గ్యాస్ సిలిండర్ల స్టాక్ రిజిస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. వినియో గదారులకు గ్యాస్ డెలివరీ చేయడంలో ఎలాంటి అక్ర మాలకు తావులేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే సిలిండర్లను సర ఫరా చేయాలని ఏజెన్సీ నిర్వాహకులను హెచ్చరిం చారు. బరువులో తేడాలు రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.అన్నయ్య పేటలోని చౌక ధరల దుకాణం నంబర్ 49ను డీఎస్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈపోస్ యంత్రాల పనితీరును, దుకాణంలోని స్టాక్‌ను పరిశీలించారు. కార్డుదారులకు సరుకులు పంపిణీ చేసేటప్పుడు వినియోగదా రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల ని, తూకాల్లో ఎటువంటి వ్యత్యాసాలు ఉండకూడ దని డీలర్‌ను ఆదేశించా రు.ఈ తనిఖీ కార్యక్ర మంలో పౌర సరఫరాల శాఖ స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## గర్భస్థ పిండ ఆరోగ్యపరివేక్షణకు లింగ నిర్ధారణ చేస్తే చట్టరీత్యా నేరం

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయం లో ఆర్.డీ.వో ఎస్. మల్లిబాబు ఆదేశాలు మేరకు వైద్య ఆరోగ్యశాఖ రెవెన్యూ లీగల్ స్త్రీ శిశు సంక్షేమం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ డివిజన్ స్థాయి పీసీ పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం డి.ఐ.ఒ డా. కె.వి. సుబ్బ రాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న డాక్టర్స్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పీసీపీఎన్‌డీటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్కాన్ సెంటర్ ను సీజ్ చేయడం జరుగు తుందన్నారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 118 స్కానింగ్ సెంటర్ల పై డెకాయ్ ఆపరేషన్లు ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్, మే నెలలో 2 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 54 ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. శ్రీ ఆద్య గైనిక్ క్లినిక్ శ్రీ సాయి శ్రీ కృష్ణ క్లినిక్ న్యూ రిజిస్ట్రేషన్ 2 శ్రీ సాయి రాఘవేంద్ర ఆసుపత్రి క్రిస్టియన్ మెడికల్ సెంటర్ సృజన ఆసుపత్రి శ్రీ దివ్య ఆసుపత్రి గౌతమ ఆసుపత్రి గొల్లప్రోలు శ్రీ లలిత ఆసుపత్రి విజయ ఎకో సెంటర్ పోలి క్లినిక్ కాకినాడ రెన్యువల్ నిమిత్తం 8 సెంటర్ల వారు స్వాతి డయాగ్నొస్టిక్ సెంటర్ బాదం బాల కృష్ణ క్లినిక్ ల్యాబ్ ఇనోదయ ఆసుపత్రి యాడింగ్ ఆఫ్ ఎంప్లాయ్ 3 అపోలో ఆసుపత్రి కాకినాడ, రమణ క్లినికల్ ల్యాబ్ కాకినాడ యాడింగ్ ఆఫ్ మిషన్ 2 బాలాజీ మెడికల్ కేర్ సెంటర్ పావని కృష్ణ స్కాన్ సెంటర్ కాకినాడ డా.ఎన్ వెంకట కుమార్ కాకినాడ స్కాన్ సెంటర్ 3 క్లోజర్, థర్డ్ ఐ ఇమేజింగ్ స్కానింగ్ సెంటర్ రిమూవల్ ఆఫ్ ఎంప్లాయ్ 1 కొరకు నమోదు చెయ్యడం జరిగినది. విటన్నిటిని ఈ సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటి ఆమోదించి జిల్లా స్థాయి కమిటీకి పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిండ లింగ నిర్ధారణ చట్టం పై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం స్త్రీ శిశు సంక్షేమ స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



## 6న జాబ్ మేళా మోడల్ కెరీర్ సెంటర్‌లో..

- జిల్లా ఉపాధి అధికారి సీహెచ్ శిరీష

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 6వ తేదీ (శనివారం) ఉదయం 10 గంటలకు రాజమహేంద్రవరం తాడితోట, మోడల్ కెరీర్ సెంటర్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సీహెచ్ శిరీష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిరకల్ సాఫ్ట్‌వేర్, ఠాగూర్ సంస్థలలోని పలు ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, పీజీ అర్హత కలిగి, 19 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు పాల్గొనవచ్చన్నారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎంప్లాయిమెంట్. ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని, రెజ్యూమ్, ఆధార్ కార్డు, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 95332 21189 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.



మనసులో మాట KANCHARLA

# శానిటేషన్ పై ప్రత్యేక కార్యాచరణ

- కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ సమీక్ష



**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

కాకినాడ నగర పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగు పరచడం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ అధ్యక్షతన శానిటేషన్ అధికారులు సూపర్వైజర్లు శానిటేషన్ సెక్రటరీలు నోడల్ అధికారులతో మంగళవారం కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశం హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్, ప్రతి వీధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నగరంలో గుర్తించిన ప్రధాన చెత్త సేకరణ ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ చెత్త తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అందుబాటు లో ఉన్న వాహనాలు సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించి పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహించాలని సూచించారు. ప్రాంతాల వారీగా రూట్ మ్యాప్ రూపొందించి కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పనులను అమలు చేయడంతో పాటు నిరంతర మానిటరింగ్ చేపట్టాలని ఆయన తెలిపారు. సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సేకరణలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని ఇంచార్జి కమిషనర్ సత్యనారాయణ ఆదేశించారు. ప్రజలకు అందిస్తున్న సేవలపై సానుకూల స్పందన పొందేందుకు శానిటేషన్ సిబ్బంది సెక్రటరీలు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రతి సెక్రటరీ తమ పరిధిలోని ప్రజలతో నేరుగా మమేకమై ఫీడ్‌బ్యాక్ నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం వేళల్లోనే అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశుభ్రత పనులను పర్యవేక్షించాలని వీధులు మురికి కాలువలు బహిరంగ ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శానిటేషన్ నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం కనిపించినా సంబంధిత అధికారులపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాకినాడ నగరాన్ని పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రతి అధికారి ఉద్యోగి సమన్వయం తో పనిచేయాలని సమావేశంలో పిలుపు నిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమ లక్ష్యాలకు అనుగుణంగా కాకినాడను ఆదర్శ నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ తో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్శా నిటేషన్ సూపర్వైజర్లు శానిటేషన్ ఇన్స్పెక్టర్లు సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.



## అనపర్తి పోలీస్ స్టేషన్‌లో అదనపు కార్యాలయ గదులు నిర్మాణం

- ప్రారంభించిన డి.ఎస్.పి నరసింహ కిషోర్

**అనపర్తి (మనసులో మాట) జూన్ 2 :**

అనపర్తి పోలీస్ స్టేషన్ను అందంగా తీర్చిదిద్ది నూతన గదులు ఏర్పాటు కు శ్రమించిన ఎస్సై ఎల్. శీను నాయక్ ను అభినందించిన ఎస్పీ డి నరసింహ కిషోర్ ఐపీఎస్. ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడంతో పాటు, పోలీసు సిబ్బందికి మెరుగైన కార్యాలయ వసతులు కల్పించే లక్ష్యంతో అనపర్తి పోలీస్ స్టేషన్‌లో, నూతనంగా ఎర్పాటు చేసిన అదనపు కార్యాలయ గదులను తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిశోర్, ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లలో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా పోలీసు సిబ్బంది పనితీరు మరింత మెరుగుపడి, ప్రజలకు వేగవంతమైన మరియు నాణ్యమైన సేవలు అందించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ అదనపు కార్యాలయ గదులు సిబ్బందికి అనుకూలమైన పని వాతావరణాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల ఆధునీకరణ, సౌకర్యాల విస్తరణ ద్వారా స్మార్ట్ పోలీసింగ్ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిఎస్పి బి. విద్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. ఎల్. వి.కె. సుమంత్ , ఎస్సైలు శ్రీ ఎల్. శ్రీను నాయక్, బి. దుర్గ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు..



## భవిష్యత్తు నిర్మాణానికి విద్యార్థులే పునాదిరాళ్లు

- ముగిసిన ఐదు రోజుల జ్ఞాన ప్రకాష్ డీఆర్‌పీల శిక్షణ




**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

భావి భారత భవిష్యత్తు నిర్మాణానికి పునాదిరాళ్లుగా ఉన్న విద్యార్థి..అభ్యాసనానికి బలమైన పునాది అవసరమని సమగ్ర శిక్షా ఏపీసీ ఎస్ సుభాషిణి అన్నారు. రాజానగరం మండలం దివాన్ చెరువు శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్ లో గత నెల 29 నుంచి నిర్వహించిన జ్ఞాన ప్రకాష్ ఐదు రోజుల డీఆర్‌పీల శిక్షణ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి తూర్పు గోదావరి జిల్లా సమగ్ర శిక్షా ఏఎంఓ వై లక్ష్మణకుమార్ అధ్యక్షతన వహించారు.

సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీసీ సుభాషిణి మాట్లాడుతూ సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (సాల్ట్)లో భాగంగా ఎన్‌జీఓ సంస్థ ప్రథమ్ భాగస్వామ్యంతో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పూర్వ ప్రాథమిక, ప్రాథమిక పాఠశాలల్లో అమలుకు పాఠశాల విద్యా శాఖ చర్యలు ప్రారంభించిందన్నారు. నూతన విద్యా విధానం-2020లో భాగంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యా సంస్కరణలు క్షేత్రస్థాయికి తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కేఆర్‌పీలు, డీఆర్‌పీలపై ఉందన్నారు. నిపుణ్ భారత్ లక్ష్యాలను సాధించే క్రమంలో భాగంగానే ప్రీ ప్రైమరీ, ప్రైమరీ తరగతుల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యా బోధన అమలు చేస్తున్నామన్నారు. ఎస్‌సీఈఆర్‌టీ రాష్ట్ర పరిశీలకురాలు కోటిపల్లి సరిత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లా ఏఎంఓలు పీ రాంబాబు, వై లక్ష్మణకుమార్‌లు మాట్లాడుతూ ఈ నెల 4వ తేది నుంచి జిల్లా స్థాయిలో ఒకటవ తరగతి బోధన చేసే ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్‌ను విజయవంతం చేయాలని డీఆర్‌పీలకు పిలుపునిచ్చారు. సమావేశంలో డైట్ లెక్చరర్ సాయి రామకృష్ణారావు, దీక్ష జిల్లా కోఆర్డినేటర్లు మంగరాణి, బలరామకృష్ణ, చింతా బాబులు తదితరులు మాట్లాడారు. అనంతరం డీఆర్‌పీలకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన కేఆర్‌పీలను దుశ్శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో డీఆర్‌పీలు సత్కరించారు. కార్యక్రమంలో తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పోలవరం జిల్లాలకు చెందిన 276 మంది డీఆర్‌పీలు, 24 మంది కేఆర్‌పీలు పాల్గొన్నారు.



## గ్రంథాలయానికి కుర్చీల బహుకరణ..

**పిఠాపురం, (మనసులో మాట) జూన్ 2:**

పిఠాపురం శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో చదువుకుని, 2025 మెగా డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన 12 మంది విజేతలు తమ ఉదారతను చాటుకున్నారు. తాము చదువుకున్న గ్రంథాలయానికి సహాయం చేయాలనే ఉద్దేశంతో వారంతా కలిసి రూ. 15 వేల విలువైన 20 కుర్చీలను గ్రంథాలయ కార్యదర్శి కొండేపూడి శంకరరావుకు బహుకరించారు.ఈ సందర్భంగా కార్యదర్శి శంకరరావు మాట్లాడుతూ, విజ్ఞానాన్ని అందించిన గ్రంథాలయాన్ని మరిచిపోకుండా ఇతర విద్యార్థుల సౌకర్యార్థం కుర్చీలు అందజేసిన కొత్త ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సభ్యులు అల్లవరపు నగేష్, కాగిత నాగేశ్వరరావు, దాసరి కృష్ణ, పెయింటర్ ఆనంద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధి కూలి మృతి

**కాజులూరు, మనసులో మాట జూన్ 2**



గుండెపోటుతో ఉపాధి కూలి మేడిశెట్టి రాఘవ (70) మృతి చెందింది. స్థానిక ఉపాధి కూలీలు ఏపీవో వెంకటలక్ష్మి , తిప్పరాజుపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ వరలక్ష్మి చెప్పిన ప్రకారం తిప్పరాజుపాలెం గ్రామానికి చెందిన మేడిశెట్టి రాఘవ , భర్తతో కలిసి ఉపాధి పనులకు ఉపక్రమించింది ఈ క్రమంలో గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయిందనీ సహచర ఉపాధి కూలీలు పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మేడిశెట్టి రాఘవకు భర్త, ఇద్దరు కుమార్తెలు ,కుమారుడు ఉన్నారు.

# పెద్ది క్రికెట్ టోర్నమెంట్







- **విజేతలకు బహుమతిగా 'పెద్ది' సినిమా టిక్కెట్లు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

రాజమహేంద్రవరం నగరంలో జనసేన పార్టీ నాయకుడు, రాజమండ్రి మెగా ప్యామిలీ ప్యాన్స్ అధ్యక్షుడు కేవీ చలపతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పెద్ది క్రికెట్ టోర్నమెంట్' ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. ఈ క్రీడలకు ఎమ్మెల్సీ సోమ వీర్రాజు, మైత్రి ఫిలిమ్స్ అధినేత ఉదయ రాజా, జనసేన రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు వై శ్రీను, జనసేన పార్టీ జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జామి సత్యనారాయణ, కమెడియన్ భద్రం తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'పెద్ది' సినిమా రిలీజ్ కాబోతున్న శుభ సందర్భంగా 2, 3 తేదీలలో రాజమహేంద్రవరంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయని చెప్పారు. యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి టోర్నమెంట్లు దోహద పడతాయన్నారు. టోర్నమెంట్ నిర్వాహకుడు కేవీ చలపతిరావు మాట్లాడుతూ యువతను క్రీడల వైపు మళ్లించడం, ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయని అన్నారు. స్థానిక యువతకు తమ ప్రతిభను నిరూపించుకునే వేదికగా ఈ టోర్నమెంట్ ఉపయోగపడుతుందన్నారు.

ఫైనల్‌లో విజేతగా నిలిచే జట్టుకు ఆకర్షణీయమైన ట్రోఫీతో పాటు 'పెద్ది' సినిమా ప్రీమియర్ షో టికెట్లు, రన్నరప్ జట్టుకు ట్రోఫీతో పాటు మార్నింగ్ బెనిఫిట్ షో టికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ బహుమతులు యువతలో మరింత ఉత్సాహాన్ని నింపనున్నాయని చెప్పారు. తొలి రోజు మ్యాచ్‌లు విజయవంతంగా నిర్వహించామని, బుధవారం ఉదయం ఫైనల్ మ్యాచ్ జరగనుందని తెలిపారు. ఫైనల్ పోటీలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పైడిరాజు, రవి, భగవాన్, హేమశ్రీ, సురేష్, వీరభద్రరావు, తేజమూర్తి తదితరులు పాల్గొని టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను అభినందిస్తూ పోటీలను స్ఫూర్తిదాయకంగా కొనసాగించాలని సూచించారు. క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై క్రీడలను ఆసక్తిగా వీక్షించారు.

## రాబోయే తొలకరికి రైతులు సిద్ధంగా ఉండాలి



- **మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహ**

**జగ్గంపేట (మనసులో మాట) జూన్ 2**

జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకుడు జగ్గంపేట జి శ్రీనివాసరావు అధ్యక్షతన సాగు సమానత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాబోయే తొలకరికి రైతులు సిద్ధంగా ఉండాలని ,అంతేగాక యూరియా వాడకాన్ని తగ్గించే విధంగా మనం ముందుకు సాగాలని, అందుకుగాను మీకు యూరియా కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు .మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహ మాట్లాడుతూ భూసారం పెంచాలని,దానికి అనుగుణంగా మనం పిఎండిఎస్ కిట్లు మీకు అందుబాటులో ఉంచామని వర్షం పడగానే మీరు నాట్లు వేసుకున్నట్లయితే ప్రధాన పంట వేసే సమయానికి ఇది పూత దశకు వస్తుందని అప్పుడు కలిగి ఉంటే భూసారాన్ని పెంచవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి నీటి సంఘం అధ్యక్షుడు కంటే రామచంద్రరావు,ఎక్స్ ఎంపీటీసీ,ఆత్మ బిటియం బాబురావు,ఏ ఈ ఓ ఈ చంద్రమౌళి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సిహెచ్ అప్పలస్వామి, గ్రామ వ్యవసాయ నాయకులు తేజస్విని మరియు సారిక , గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు క్రీడల్లోనూ ప్రోత్సాహం

- **జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**రంపచోడవరం (మనసులో మాట),- జూన్ 2 :-**



ఏజెన్సీలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లో దృష్టి పెట్టి జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో పోలవరం జిల్లాలోని చింతూరు డివిజన్ వి ఆర్ పురం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుచున్న మడకం సురేఖ 33 కేజీల ఈవెంట్లో సిల్వర్ మెడల్, 36 కేజీల ఈవెంట్లో పథకం సాధించిన బంధం సరిత మే నెల 16 ,17 వ తేదీలలో పూదిచేరి రాష్ట్రంలో సెకండ్ అండర్ 15వ రేజింగ్ ఛాంపియన్ షిప్ 2026 లో పథకాలు సాధించిన మన పోలవరం జిల్లా గిరిజన విద్యార్థులకు పోలవరం జిల్లా కలెక్టర్ కె .దినేష్ కుమార్ సాల్వాలతో సన్మానించి బొకేలతో సర్టిఫికెట్లూ అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదేవిధంగా బడి బయట ఉన్న విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యాన్ని కనబరిచే విధంగా ఎక్కడికక్కడ వివిధ రకాలైన క్రీడలకు విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిడి మడకం భద్రమ్మ,పి ఈ టి శివకుమార్,పీడీలు పోతురాజు,వెండిల కృష్ణారావు,మిత్తివాడ చిన్న సోమిరెడ్డి,మంగయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొరియర్ పార్శిలు కేంద్రాలలో డీఎస్పీ తనిఖీలు





పెద్దాపురం (మనసులో మాట) జూన్ 2; పెద్దాపురం పట్టణంలో కొరియర్ పార్సిల్ కేంద్రాల్లో డిఎస్పి బాలగంగాధర్ తిలక్ మంగళవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొరియర్ కేంద్రాల ద్వారా రవాణా జరుగుతున్న పార్సెల్ వివరాలు రికార్డులను పరిశీలించారు, ఏ ఏ వస్తువులు ఏఏ ప్రాంతాలకు వెళుతున్నాయో పూర్తి సమాచారాన్ని కలిగి ఉండాలని డి.ఎస్.పి తిలక్ ఆదేశించారు. అనుమానిత వస్తువులు, పార్సిల్స్, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పి ఆదేశించారు. ప్రభుత్వాన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని కూడా డిఎస్పి హెచ్చరించారు. కొరియర్ పార్సెల్ కేంద్రాల్లో డిఎస్పీ తనిఖీలు చేపట్టడంతో పట్టణంలో కలకలం ఏర్పడింది. పెద్దాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాసరావు, ఎస్ఐ మౌనిక పాల్గొన్నారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# భారీ వర్షాల నేపథ్యంలో ముంపు ప్రాంతాల పరిశీలించిన...



- **కాకినాడ మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

కాకినాడ నగరంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ముంపు ప్రాంతాలు ప్రధాన డ్రైనేజీలు నేలకొరిగిన వృక్షాల పరిస్థితిని కాకినాడ మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మంగళవారం సాయంత్రం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నగరంలో వర్షపు నీటి పారుదల పారిశుద్ధ్య నిర్వహణ అత్యవసర చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

కమిషనర్ తో పాటు సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. వెంకట్రావు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీ చరణ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కనకారావు లచ్చారావు తదితరులు పర్యటనలో పాల్గొన్నారు. మొదట నగరంలోని ఎన్ ఎఫ్ సి ఎల్ రోడ్‌లో ఉన్న ప్రధాన డ్రైనేజీని పరిశీలించిన కమిషనర్ వర్షపు నీటి ప్రవాహం సజావుగా సాగుతున్న తీరును గమనించారు. డ్రైనేజీలలో ఎక్కడైనా అవరోధాలు ఉంటే వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం వెంకట్‌నగర్ ప్రాంతంలో భారీ వృక్షం నేలకొరిగి రహదారిపై పడిపోవడాన్ని గమనించిన కమిషనర్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే సిబ్బందితో ఆ వృక్షాన్ని తొలగింపజేశారు. అలాగే మదర్ థెరిసా విగ్రహం సమీపంలోని కాలువలను పరిశీలించి, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో ప్రధాన డ్రైనేజీలు, కాలువల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో నేలకొరిగిన వృక్షాలను గుర్తించి యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నామని రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు . అలాగే నగరంలోని అన్ని డ్రైనేజీల్లో సిల్ట్ తొలగింపు కార్యక్రమం కొనసాగుతుందని పారిశుద్ధ్య సిబ్బంది, ఇంజినీరింగ్ విభాగం సమన్వయంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితులు ఎదురైతే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు. నగరంలో వర్షాల కారణంగా తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు మున్సిపల్ యంత్రాంగం పూర్తిస్థాయి లో సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు

# జిల్లా శిశు సంక్షేమ శాఖలో కృత్రిమ మేధస్సు పెంచే విధంగా శిక్షణ

- **జిల్లా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కే ఉమా.**

**రంపచోడవరం (మనసులో మాట),- జూన్, 2 :**




పోలవరం జిల్లాలోని 12 మండలాల్లో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు (ఎ ఐ) పెంచే విధంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేయడం జరిగిందని పోలవరం జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.ఉమా పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో డి యం అండ్ హెచ్ ఓ తో, పోలవరం జిల్లాలోని అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టులకు సంబంధించిన సిడిపిఓలతో,ఐసిడిఎస్ సూపర్వైజర్లతో, అంగన్వాడి టీచర్లతో కృత్రిమ మేధస్సు పెంచే విధంగా జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. ఉమా సమావేశం,శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.ఉమా మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో బాల బాలికలకు కృత్రిమ మేదస్సు (ఎ ఐ) ఆధారిత స్క్రీనింగ్
మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర శిశు అభివృద్ధి సేవల విభాగం ద్వారా కృత్రిమ మేధస్సు (ఎ ఐ)ఆధారిత స్క్రీనింగ్ విధానాలపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.పోలవరం జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో

చిన్నారుల ఆరోగ్య స్థితి, ఎదుగుదల,పోషకాహార ఎ ఐ ఆధారిత స్క్రీనింగ్ విధానం ద్వారా పిల్లల ఆరోగ్య పరిస్థితులను వేగంగా గుర్తించి, అవసరమైన చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. పోలవరం జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్ వారి ఆధ్వర్యంలో
అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడి కేంద్రాలలోని 0 టు 6 సంవత్సరాల బాలబాలికల ఆరోగ్య సూచికల విశ్లేషణ,నివేదికల తయారీ అంశాలపై నిపుణులు ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందనీ ఆమె అన్నారు.
అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయడంలో ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని పీడీ తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది ఈ శిక్షణ ద్వారా పొందిన క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా వినియోగించాలని ఆమె అన్నారు. ప్రతి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో జూన్ ఐదో తారీకు నుండి పదో తారీకు వరకు మండల స్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలకు కృత్రిమ మేధస్సు పెంచే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో డి అండ్ ఎంహెచ్ఓపి సరిత, సిడిపివోలు సుచరిత, మల్లిక,జయలక్ష్మి, అరుణ,క్రాంతి కుమారి అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాతేరు చెరువును కాపాడండి

- **బీజేపీ జిల్లా కార్యదర్శి స్వామి సూర్యకిరణ్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**



రాజమహేంద్రవరం రూరల్ కాతేరు గ్రామంలో ఉన్న స్థానిక చెరువును కాపాడటానికి, పర్యావరణాన్ని సంరక్షించడానికి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి స్వామి సూర్యకిరణ్ జిల్లా అధికారులను కోరారు. గత రెండు దశాబ్దాలుగా ఈ చెరువులో పూడిక తీయకపోవడం వల్ల చెరువు పూర్తిగా పాడైపోయిందని, గ్రామంలోని డ్రెయినేజీ మురుగు నీరు అంతా ఈ చెరువులో కలవటం వల్ల నీరు కలుషితమై భూగర్భ జలాలు కూడా అడుగంటిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ సమస్యల పరిష్కారంలో భాగంగా చెరువులోకి మురుగు నీరు కలవకుండా తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే చెరువులో పేరుకుపోయిన పూడికను తీయటం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని, ఇది వర్షపు నీరు భూమిలోకి ఇంకడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. చెరువు లోపలి భాగంలో శాస్త్రీయంగా ఇంకుడు గుంతలు లేదా రీఛార్జ్ షాఫ్ట్‌లను ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాల మట్టాన్ని పెంచవచ్చని, దీని వల్ల చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ బావులు, బోర్‌వెల్స్‌లో నీటి కొరత తప్పుతుందని వివరించారు. చెరువులోకి వచ్చే వర్షపు నీరు స్వచ్ఛంగా మారేందుకు వీలుగా లోపలికి వచ్చే మార్గాల్లో రాళ్లు, ఇసుకతో కూడిన బయోఫెన్సింగ్ లేదా సహజ వడపోత వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనితో పాటు చెరువు గట్లను మట్టి, రాళ్లతో బలోపేతం చేయాలని, గట్టు ఒరిపిడి కాకుండా ఉండేందుకు రావి, మర్రి, వేప వంటి మొక్కలతో అడవుల పెంపకం చేపట్టి చెరువును సుందరీకరించాలని కోరారు. తమ అభ్యర్థనకు అధికారులు సానుకూలంగా స్పందించి, త్వరలోనే క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని స్వామి సూర్యకిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, రాజమండ్రి రూరల్ ప్రధాన కార్యదర్శి కండెల్లి సురేష్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు గద్దం నరేష్ పాల్గొన్నారు.

# పోలమూరు లో కిశోరి వికాసం వేసవి కాలం శిక్షణ కార్యక్రమం

**అనపర్తి ( మనసులో మాట), జూన్ 2:**

అనపర్తి మండలం పోలమూరు గ్రామం మూలవీధి లో కిశోరి వికాసం వేసవి కాలం శిక్షణా కార్యక్రమం లో భాగం
గా, కిశోరి బాలుర బాలికల (సఖి) "స్మార్ట్ ఫోన్ వినియోగం" అను అంశం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగం గా కిశోరి బాలురు, కిశోరి బాలికలకు స్మార్ట్ ఫోన్ వినియోగం వలన ఎన్నో లాభాలు ఉన్నప్పటికీ అవగాహన లేమి, అత్యుత్సాహం కారణంగా వ్యక్తిగత భద్రత మరియు ఆర్థిక భద్రత కు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు కిశోరి బాలికలు, కిశోరి బాలురు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ది చిత్ర నిర్మాత నివాసంలో ఘనంగా దత్తహోమం

- **హైదరాబాద్‌లో పూజలు నిర్వహించిన పిఠాపురం దత్త ఉపాసకుడు**

**పిఠాపురం (మనసులో మాట) జూన్ 2:**

రామ్ చరణ్ తేజ్, సానా బుచ్చిబాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'. ఈ చిత్ర నిర్మాత, వృద్ధి సినిమాస్ అధినేత కిలారు వెంకట సతీష్ నివాసంలో మంగళవారం దత్తాత్రేయ స్వామివారి ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో పిఠాపురం క్షేత్రానికి చెందిన దత్త ఉపాసకులు లక్ష్మీనారాయణ దత్త స్వామి ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. నిర్మాత కిలారు వెంకట సతీష్ చేతుల మీదుగా దత్తాత్రేయ స్వామివారికి పవిత్ర అభిషేకము, విశేష దత్త హోమం మహా పూర్ణాహుతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్త ఉపాసకుడు లక్ష్మీ నారాయణ దత్త స్వామి చిత్ర నిర్మాతకు పిఠాపురం క్షేత్ర మహత్యాన్ని వివరించారు. ఈ పూజా కార్యక్రమాలలో చలనచిత్ర రంగానికి చెందిన పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు ఎన్రోల్మెంటు నూరు శాతం ఉండాలి

- **కలెక్టర్ దినేష్ కుమార్**

**రంపచోడవరం (మనసులో మాట),జూన్ 2:-**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును ఎన్రోల్మెంట్ 100 శాతం పెంచడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో జిల్లాలోని ఏటిడబ్ల్యూఓతో, ప్రధానోపాధ్యాయులతో,మండల విద్యాశాఖ అధికారులతో,జిల్లా విద్యాశాఖ అధికారితో,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తో,ఏజెన్సీ విద్యాశాఖ అధికారితో బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలలో జాయిన్ చేసే విధంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ**

ప్రభుత్వ పాఠశాలల్లో నూటికి నూరు శాతం విద్యార్థుల నమోదును సాధించాలనీ ఆయన తెలిపారు.

ప్రధానోపాధ్యాయులు ఇంటింటికీ



వెళ్లి సర్వే చేయాలనీ ఆయన అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును ఎన్రోల్మెంట్ పెంచడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన అన్నారు.బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు.

ఇంటింటి సర్వే ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది గ్రామాల్లో, వార్డుల్లో ఇంటింటికీ తిరిగి సర్వే చేపట్టాలనీ బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలనీ ఆయన అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మలు, మధ్యాహ్న భోజన పథకం మరియు ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ విద్యా విధానం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అదేవిదంగా హెచ్ఎంలు,ఏటి డబ్ల్యూ ఓ,ఉపాధ్యాయులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతీ పాఠశాలలో వందకి వంద శాతం ఎన్రోల్మెంట్ చెయ్యాలని ఆయన అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందనీ ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి,ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లు పెంచాలనీ ఆయన అన్నారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవనీ కలెక్టర్ అన్నారు.ప్రైవేట్ పాఠశాలలలో చదువుచున్న విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించేలా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.పోలవరం జిల్లాలోని ఒక్కొక్క స్కూలుకు సంబంధించిన ఎన్రోల్మెంట్ కమిటీ, మండల కమిటీ,జిల్లా స్థాయి కమిటీలు వచ్చే జూన్ 12 నాటికి టార్గెట్ ప్రకారం బడి బయట ఉన్న పిల్లలకు ఒకటో తరగతి పిల్లలను స్కూల్లో జాయిన్ చేయడం అదే విధంగా ఒకటవ తరగతి నుండి పదో తరగతి వరకు ట్రాన్సిషన్ తప్పకుండా పక్కాగా నిర్వహించి ఆయా వివరాలు ఎప్పటికప్పుడు నివేదికల సమర్పించాలని ఆయన అన్నారు. జూన్ 5వ తారీఖున గ్రీన్ ఛానల్ ప్రోగ్రాం ప్రారంభించడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి పాఠశాలలో పర్యావరణాన్ని పెంచే విధంగా మొక్కలు పెంచే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి ఆశ్రమ పాఠశాలలో పొడి చెత్త తడి చెత్త వేరువేరు ఏర్పాటుచేసి అక్కడ తయారైన ఎరువులను అదేవిధంగా ఆరో ప్లాంట్ ద్వారా వచ్చిన నీటిని ఆశ్రమ పాఠశాలల ప్రాంగణాలలో కూరగాయలు వివిధ రకాలైన మొక్కలు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. బడి పిలుస్తుంది ప్రోగ్రాంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలోని ఐదు సంవత్సరాల పైబడిన బాలబాలికలను దగ్గర్లో ఉన్న పాఠశాలలలో జాయినింగ్ చేయాలని ఆయన అన్నారు.ప్రతి ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో పచ్చదనంతో నింపడం విద్యార్థులలో పర్యావరణంపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ గ్రీన్ ఛానల్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. విద్యార్థి దశ నుండి ప్రకృతిని ప్రేమించడం, మొక్కలను నాటడం అలవాటు చేసుకునే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయులందరికీ స్కూల్ వివరాలు ఎప్పటికప్పుడు పొందుపరిచే విధంగా ఒక గ్రూపును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శ్రీరామమూర్తి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య,సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. సత్యనారాయణమూర్తి, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు,సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు జల్లి శంభుడు, కృష్ణమోహన్, సూపర్డెంట్ బి.కిషోర్ మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ఎండలు రీత్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **ప్రభుత్వ వైద్యాధికారి మహేష్ రెడ్డి**

**రంపచోడవరం (మనసులో మాట ) జూన్ 2 పోలవరం జిల్లా**

ఏజెన్సీ ప్రాంతాల్లో పెరుగుతున్న ఎండలు రీత్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అడ్డతీగల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మహేష్ రెడ్డి పలు సూచనలు చేశారు.

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు,తీవ్రమైన ఎండల దృష్ట్యా ఏజెన్సీ ప్రాంత ప్రజలు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని, ఎండ తీవ్రతకు



తోడు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు పెరుగుతున్నాయని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎండల తీవ్రత నుండి రోగులకు, వారి సహాయకులకు ఉపశమనం కలిగించేందుకు ప్రత్యేకంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతీ ఒక్కరికీ చల్లని మజ్జిగను పంపిణీ చేస్తూ, ఎండ దెబ్బ (వడదెబ్బ) తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కౌన్సిలర్ నారే వాసు అవగాహన కల్పించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు మద్యం సేవించడం వల్ల శరీరం త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది అని దీనికి తోడు ఏజెన్సీ రోడ్లపై మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని డాక్టర్ ప్రసన్న దేవి అన్నారు. కాబట్టి ప్రయాణాల్లో మద్యం సేవించడాన్ని పూర్తిగా నివారించాలి అని ఎండ తీవ్రతకు జాగ్రత్తలు పాటించాలి అని, ముఖ్యం గా మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప వృద్ధులు, గర్భిణీలు, పిల్లలు బయటకు రాకూడదు అని,బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ లేదా గుడ్డను ధరించాలి అని ,గొడుగు తప్పనిసరిగా వాడాలి. ఓఆర్ఎస్ (ORS) లవణాల నీరు, మజ్జిగ, కొబ్బరిబొండాలు, నిమ్మరసం వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి అని డాక్టర్ మహేష్ రెడ్డి అన్నారు.ఎవరికైనా విపరీతమైన జ్వరం, స్పృహతప్పడం, వాంతులు వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే సమీపంలోని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తే వైద్య సహాయం సకాలంలో అందుతుంది అని వైద్యాధికారులు కోరారు.ఈ కార్యక్రమం లో పోలీసులు అందిస్తున్న సూచనలు, తుచ తప్పక పాటించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ స్టాఫ్ ఇతరులు పాల్గొన్నారు.

# కాకినాడ నగర పాలక సంస్థకు ఐ ఎస్ ఓ అవార్డు

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

నాణ్యమైన పరిపాలన ప్రజా సేవలు పర్యావరణ పరిరక్షణలో ప్రతిభ కనబరిచిన కాకినాడ నగర పాలక సంస్థ (కేఎంసీ)కి ప్రతిష్టాత్మకమైన ఐ ఎస్ ఓ ధృవీకరణ పత్రాలు లభించాయి. హెచ్.వై.ఎమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ గుర్తింపును అందించింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఐ.ఎస్.ఓ ప్రతినిధి కాకినాడ నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ చేతుల



మీదుగా కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ధృవీకరణ పత్రాలను స్వీకరించారు. పౌర సేవల అందజేత పట్టణ ప్రణాళిక ప్రజారోగ్య నిర్వహణ స్థానిక నిబంధనల అమలు అలాగే పర్యావరణ హిత విధానాలు అమలులో కాకినాడ నగరపాలక సంస్థ చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ అధికారులు సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

ఈ ధృవీకరణలు 2026 జూన్ 2 నుంచి 2027 జూన్ 2 వరకు చెల్లుబాటులో ఉంటుందని కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ తెలిపారు. ఈ విజయానికి అధికారులు ఉద్యోగులు పారిశుధ్య కార్మికులు ఇంజనీర్లు ఆరోగ్య శాఖ సిబ్బంది సమిష్టి కృషే కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు కాకినాడ నగరపాలక సంస్థ పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనప కమిషనర్ కె.టీ సుధాకర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరావు, ఎంహెచ్వో డా. పృద్వి చరణ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వేలేరుపాడు అగ్నిప్రమాదంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిగ్భ్రాంతి




- **అగ్నిప్రమాద ఘటనపై అనుమానాలు**

**ఏలూరు, జూన్ 02(మనసులో మాట)**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం వేలేరుపాడులో మంగళవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందడం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పూరిల్లు దగ్ధం అయిన ఘటనలో వలగాని సావిత్రి, సిగ పూలమ్మ అనే ఇద్దరు మహిళలు సజీవదహనమై మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. అగ్నిప్రమాదంలో వలగాని సావిత్రి ఇల్లుతో పాటు పక్కనే ఉన్న మరో ఇల్లు పూర్తిగా దగ్ధమవడం దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున తక్షణ సహాయం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు.

ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారుల ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేసిన ఎంపీ, ప్రమాద స్థలానికి వెళ్లిన కుక్కునూరు సీఐ రమేష్ తో ఫోన్ లో మాట్లాడారు. అగ్నిప్రమాద ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తూ కొంతమంది స్థానికులు తనకు ఫోన్ చేసిన విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ ప్రమాద కారణాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే క్లూస్ టీమ్ ను రప్పిస్తున్నట్లు, ఏదైనా కుట్ర కోణం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు ఎంపీకి వివరించారు.

# లక్ష్మీ నరసాపురంలో ఉచిత వైద్య శిబిరం



**అనపర్తి( మనసులో మాట), జూన్ 2:**

అనపర్తి మండలం లక్ష్మీ నరసాపురం గ్రామం లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో, ఉచిత వైద్య శిబిరాన్ని రమాదేవి హాస్పిటల్ అధినేత, డాక్టర్ రమాదేవి ఏర్పాటు చేసిన తమ హాస్పిటల్ సిబ్బందితో పాటు పాల్గొని, ఉచిత పరీక్షల తో పాటు మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అనపర్తి మండల కూటమి నాయకులు,లక్ష్మీ నరసాపురం గ్రామ కూటమి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో అడ్డూ అదుపూలేని మట్టి తవ్వకాలు

- **సీపీఐ ఆగ్రహం**
- **అధికారులు స్పందించకుంటే పోరాటానికి సిద్ధమని హెచ్చరిక**



**పిఠాపురం,(మనసులో మాట) జూన్ 2:**

పిఠాపురం నియోజకవర్గంలో మట్టి, గ్రావెల్ తవ్వకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, దీనిపై నీటిపారుదల, రెవెన్యూ సాఖల అధికారులు పొంతన లేని సమాధానాలు ఇస్తూ తప్పించుకుంటున్నారని సీపీఐ, దళిత ప్రజాసంఘాల నాయకులు మంగళవారం పత్రికా సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాపర్తి చెరువులో ఇప్పటికే మూడు దఫాలుగా పరిమితికి మించి నిబంధనలకు విరుద్ధంగా అధిక లోతు తవ్వకాలు జరిపారని విమర్శించారు.మట్టిని ఇంత భారీగా తవ్వడం వల్ల చుట్టుపక్కల పంట పొలాలకు సాగునీరు అందే అవకాశం దెబ్బ తింటుందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులో నిబంధనల కంటే ఎక్కువ లోతుగా తవ్వడం వల్ల పశువులు, గ్రామ ప్రజలు పొరపాటున పడితే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఇంత విచ్చలవిడిగా మట్టి మాఫియా సాగుతున్నా.. ఫిర్యాదులు చేసినా అధికారులు తమ పరిధి కాదంటూ పెడచెవిన పెడుతున్నారని, దీనివల్ల అక్రమార్కులు మరింత యథేచ్ఛగా రెచ్చిపోతున్నారని మండిపడ్డారు.

**పవన్ కళ్యాణ్ మాటలను కూడా లెక్క చేయడం లేదు**

మట్టి తవ్వకాలను పూర్తిగా నిలిపివేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టంగా చెబుతున్నప్పటికీ, అక్రమార్కులు ఆయన మాటలను కూడా లెక్క చేయకుండా రాత్రింబవళ్లు మట్టిని తరలిస్తున్నారని నాయకులు ఆరోపించారు. రాపర్తి చెరువులో తవ్వకాలకు అసలు ఎంత లోతు వరకు పర్మిషన్ ఇచ్చారో అధికారులు బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. ఈ మట్టి అక్రమ రవాణా ద్వారా వచ్చే కోట్లాది రూపాయల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వెళ్తుందా లేక స్థానిక నాయకుల జేబుల్లోకి వెళ్తుందా అని నిలదీశారు.తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రాపర్తి చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ మట్టి తోలకాలను నిలిపివేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజాపోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఖండవల్లి సుబ్బారావు, రజాల నాగేశ్వరరావు, మోర్తా నాగేశ్వరరావు ఇతర ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలు






- **బాల్య దశ అభివృద్ధి పై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం**
- **మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి సిహెచ్ లక్ష్మి**

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఐసీడీఎస్ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని సేవలలో వినియోగించే దిశగా "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్డ్ అండ్ ఎర్లీ చైల్డ్ హుడ్" అంశంపై ఒక రోజు జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో నిర్వహించడమైనదని జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్. లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టుల సీడీపీఓలు, సూపర్‌వైజర్లు లైన్ డిపార్ట్మెంట్ అయినటువంటి వైద్య ఆరోగ్య శాఖ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ ఐ సాంకేతికతను వివిధ రంగాలలో విస్తృతంగా వినియోగిస్తున్న నేపథ్యంలో చిన్నారుల సమగ్ర అభివృద్ధి, పోషకాహార స్థితి పర్యవేక్షణ, ముందస్తు గుర్తింపు సేవలు, డేటా విశ్లేషణ, సేవల పర్యవేక్షణ ఫలితాల మెరుగుదలలో ఏ ఐ వినియోగంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.అదేవిధంగా చిన్నారుల మేధో, శారీరక, సామాజిక మరియు భావోద్వేగ వికాసానికి సంబంధించిన ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ డెవలప్‌మెంట్ అంశాలపై నిపుణులు శిక్షణ అందించారు

# జూన్ 6న పిఠాపురంలో మెగా జాబ్ మేళా




**పిఠాపురం, (మనసులో మాట) జూన్ 2:**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూన్ 6వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు పిఠాపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పాడా పీడీ శివరామ్ ప్రసాద్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ మేళాలో సుమారు 30 ప్రముఖ ప్రైవేట్ సంస్థలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. పదవ తరగతి (ఐటీఐ) నుండి ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బీటెక్ మరియు పీజీ పూర్తి చేసిన 18 నుండి 35 ఏళ్ల లోపు నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్ ద్వారా "నైపుణ్యం" పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 8500885866, 9440756250 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని అధికారులు తెలిపారు.


మనసులో మాట

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**తాడేపల్లిగూడెం (మనసులో మాట) జూన్ 2 :** తాడేపల్లిగూడెం మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన మందాల గోవింద రాజు ఇటీవల ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోవిందరాజుకు ఉన్నత వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంజూరైన రూ.2,04,452 లు LOC చెక్కును మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ పరిధిలో లేని వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నేరుగా రోగులకు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ పరిమి రవికుమార్, టీడీపీ నాయకుడు శనగన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో భారీ వర్షం!



- **రహదారులు జలమయం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:** కేరళలో ప్రారంభమైన రుతుపవనాల ఎఫెక్ట్ తూర్పు గోదావరి జిల్లాలో స్పష్టంగా కనిపించింది. మంగళవారం రాత్రి ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం. తొలుత చిన్నపాటి జల్లులు మాదిరిగా ప్రారంభమై మెల్ల మెల్లగా ఎక్కువై కుంభ వృష్టిగా మారింది. మంగళవారం సాయంత్రం వరకూ భారీ వడగాల్పులు, తారెత్తిన ఎండతో ప్రజలు అల్లల్లాడిపోయారు. రాత్రి ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని చల్లని గాలి వీచడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కొద్ది సేపటికే ఎడతెరిపిలేని వర్షం కురవడంతో ఉపశమనం పొందారు. అయితే నగరంలోని పలు ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. ఒకవైపు రహదారుల నిర్మాణ పనులు కారణంగా ఎక్కడికక్కడ బారికేడ్స్ ఏర్పాటు చేయటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చింది. స్థానిక తాడితోట జంక్షన్ నుండి తూర్పు రైల్వే స్టేషను మీదుగా హుకుంపేట వెళ్ళేవారు..మోరంపూడి హైవే మీదుగా తిరిగి వెళ్ళాల్సిన పరిస్థితి. దీంతో వర్షంలో తడిసి ముద్దవుతూనే తమ వాహనాలపై ప్రయాణం కొనసాగించారు. మొత్తంపై మంగళవారం రాత్రి పది గంటల సమయంలో కురిసిన వర్షాన్ని జిల్లా వాసులు ఆస్వాదించారు.

# గోదావరి పుష్కరాల కొరకు రాష్ట్ర ఉన్నత అధికారులు మంజూరు చేస్తున్న పనుల వివరాలను సమర్పించండి

**ఏలూరు, జూన్, 2(మనసులో మాట)** రానున్న గోదావరి పుష్కరాలకు జిల్లాలోని వివిధ శాఖలు చేపట్టే పనులకు సంబందించి సంబంధిత శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులు మంజూరు చేసిన పనుల వివరాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా ఏలూరు జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాలలో చేపట్టే పనుల ప్రతిపాదనలపై మంగళవారం అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ



2027లో జరగనున్న గోదావరి పుష్కరాలకు జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంతంలోని స్నాన ఘట్టాలు, నది గట్లు పటిష్టం వంటి పనులతో పాటు విద్యుత్, రోడ్లు, పర్యాటకం, దేవాదాయ, ప్రజా రవాణా వ్యవస్థ, తదితర శాఖలకు సంబంధిత ఆయా శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు సమర్పించిన ప్రతిపాదనలలో ఆయా శాఖలు మంజూరు చేసిన పనులు, నిధులకు సంబందించిన సమాచారాన్ని వెంటనే సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# కంబాల సహకారంతో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ





**గోకవరం (మనసులో మాట), జూన్ 2 :** విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ1 కంబాల శ్రీనివాసరావు సహకారంతో గోకవరం, వీర్లంకపల్లి, ఫజుల్లాబాద్ వెళ్లే రహదారిలోని ఉపాధి కూలీలకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది మంగళవారం మజ్జిగ పంపిణీ చేశారు. ప్రస్తుత ఎండలు విపరీతంగా మండుతున్న తరుణంలో ఉపాధి కూలీలకు దాహార్తి తీర్చడానికి కంబాల శ్రీనివాసరావు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన అదుబాటులో లేక పోవడంతో ఆయన తరుపున రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వర రావు, తుమ్మల బుజ్జి, పదిలం చక్రా రావు, రాజు, నెల్లి శ్రీను, గౌతమ్, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కంబాల సీఎండీ కార్యాలయం వద్ద దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జయంతి వేడుకలు

**గోకవరం (మనసులో మాట), జూన్ 2 :** మండల కేంద్రం గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ1 కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు చీరాల పేరలా ఉద్యమం ద్వారా ఆంగ్లేయులను



గడగడలాడించిన ఆంధ్రరత్న శ్రీ దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జయంతి వేడుకలను రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, బత్తిన వీరాంజనేయులు, ఆనం చెల్లారావు, గౌతమ్, ఆదం మణికంఠ, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రంపయర్రంపాలెంలో పారిశుధ్యం అస్తవ్యస్తం

- **తక్షణమే చర్యలు చేపట్టాలని జనసేన లీడర్ డిమాండ్**

**గోకవరం (మనసులో మాట), జూన్ 2 :** గోకవరం మండలంలో పారిశుధ్య పనులు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గత రెండు వారాలుగా చెత్త సేకరణ జరగక వీధులన్నీ చెత్తకుప్పలుగా మారాయ్యని జనసేన లీడర్ నవ నాసి విష్ణు ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. గ్రామంలో ప్రత్యేకంగా శుభ్రత పాటించాలని పంచాయతీ సిబ్బందికి ఎప్పుడు సూచనలు ఇస్తూనే ఉంటారని, అలాంటిది పంచాయతీ వ్యవస్థ దారుణంగా తయారయిందన్నారు. మండలంలోని రంపయర్రంపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో సిబ్బంది కొరత, వాహనాల రిపేర్ సాకుతో ఇంటింటికీ చెత్త సేకరణ నిలిచిపోయిందన్నారు. దీంతో దుర్వాసనతో పాటు ఈగలు, దోమల బెడద పెరిగిందని ప్రజలు అనారోగ్యాల పాలై ఆసుపత్రులకు వెళ్తున్నారన్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించాలని, పారిశుధ్య పనులు గాలికి వదిలేస్తే అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. 48 గంటల్లో చెత్త తొలగించాలని జనసేన లీడర్ నవ నాసి విష్ణు అధికారులను డిమాండ్ చేశారు. దీనిపై మండల అధికారులు. స్పందించి తక్షణమే పరిశుధ్య పనులు చేపట్టాలని ఆయన కోరారు


SRI KANCHERLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS CREATIONS
Yadha Kumar's
Coming soon
- VICTORY OVER ENEMIES
PRODUCER K. UPENDRA
DIRECTOR YADHA KUMAR
CO PRODUCERS K SUBBA LAKSHMI, K SUNITHA
GUNA SEKHARAN RAGHU KUNCHE SHYAM KUMAR .P PRASADULA MADHU BABU DRAGON PRAKASH LOOKS RAJSEKHAR
UTTAR KUMAR CHANDU RAMESH SURYANARAYANA TRINADH BABU K. JANARDHAN SURYA CHANDRA RAMANA PUSHYAMI SURYA PRAKASH RAO